**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



RNI:TGTEL/25/A1882

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:29 | volume: 1, Issue:29 | మంగళవారం 26 అగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## దేశ స్వావలంబన కోసం


### స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ స్వావలంబన కోసం స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం కీలకమని అన్నారు. ఈ స్వదేశీ ఉద్యమం వందేళ్ల నాటి నినాదం కాదని, దేశ భవిష్యత్తును బలోపేతం చేసే ఆధునిక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

**మిగితా 7లో...**

## ఆత్మనిర్భర ప్రస్థానంలో గగన్‌యాన్ ఓ అధ్యాయం



న్యూఢిల్లీ: భారత్ చేపట్టబోయే మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్.. 'ఆత్మనిర్భర్ భారత్' సాధన దిశగా చేపడుతున్న ప్రయాణంలో కొత్త అధ్యాయమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆ యాత్ర కోసం ఎంపికైన శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములను దేశ ఆణిముత్యాలుగా, మార్గదర్శకులుగా అభివర్ణించారు. ఆదివారం ఇక్కడ వైమానిక దళం ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన నలుగురు వ్యోమగాములను సత్కరించారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) విజయవంతంగా వెళ్లి వచ్చిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. "అంతరిక్షాన్ని పరిశోధన రంగంగానే కాకుండా ఆర్థిక వ్యవస్థ, భద్రత, ఇంధనం, మానవాళి భవితగా కూడా చూస్తున్నాం" అని పేర్కొన్నారు. చంద్రుడి నుంచి అంగారకుడి వరకూ భారత ఉనికిని చాటామన్నారు. గగన్‌యాన్ వంటి మిషన్లకు దేశం పూర్తి సన్నద్ధతతో ఉందని చెప్పారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి రోదసి శక్తుల సరసన మన దేశం నిలుస్తుందన్నారు. వ్యోమగాముల శిక్షణలో బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్ సంస్థ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రెండున్నరేళ్ల శిక్షణను రెండున్నర నెలల్లోనే శుక్లా పూర్తి చేసుకున్నారని, ఇది భారతీయుల అంకితభావం, పట్టుదలకు నిదర్శనమన్నారు. మన దేశం నుంచి అంతరిక్షంలోకి వెళ్లి.. పెసలు, మెంతులు వంటి వాటిని పండిస్తారని తానెప్పుడూ ఊహించలేదని చెప్పారు. వ్యవసాయ ఆధారిత దేశమైన భారత్‌కు చెందిన శుభాంశు అంతరిక్షంలో రైతుగా మారారని అన్నారు. 2027లో చేపట్టబోయే గగన్‌యాన్ కింద ముగ్గురు వ్యోమగాములను 400 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి భారత్ పంపబోతోంది. దీనికోసం శుక్లా, ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజీత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్‌లు ఎంపికైన సంగతి తెలిసిందే.

## ఆ రెండురోజులు భారీ వానలు



– హెచ్చరించిన ఐఎండీ...

తెలంగాణలో రాగల నాలుగు రోజులు రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలుంటాయని తెలిపింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలుంటాయని పేర్కొంది. శుక్రవారం ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో వాతావరణశాఖ వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## దూకుడు పెంచిన ఏసీబీ



ప్రభుత్వ కార్యాలయాల్లో పెద్ద ఆఫీసర్ హోదా, లక్షల్లో జీతం. అయితేనేం కక్కుర్తి. ఇంకా ఇంకా సంపాదించాలన్న దురాశ. తరతరాలకు సరిపడా కూడబెట్టాలన్న చెడుబుద్ధి. ఇదీ రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు అధికారులు, సిబ్బంది తీరు. పనుల కోసం తమ వద్దకు వచ్చే వారిని లంచం కోసం జలగల్లా పీడిస్తున్నారు. అడిగినంత ఇవ్వకుంటే పనులు, బిల్లులు ఎక్కడికక్కడా ఆపేస్తున్నారు. ఇటీవల తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేసిన పలువురు లంచగొండి అధికారులు లంచాల సొమ్ముతో సంపాదించిన ఆస్తులు చూస్తే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఒక్కొక్కరి ఆస్తుల విలువ వందల కోట్లు ఉండడం అడ్డూ అదుపు లేని వారి అవినీతికి పరాకాష్టగా నిలుస్తోంది. పట్టుబడుతున్న వారు కొందరే ప్రభుత్వ శాఖల్లో తిష్ఠ వేసుకున్న అవినీతి అనకొండలు ఇంకా ఎందరో ఉన్నారు. ఈ నేపథ్యంలో అవినీతి అధికారులు, సిబ్బంది వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వరుస దాడులు చేయిస్తూ వారిని కటకటాల వెనక్కి పంపిస్తోంది. ఇటీవల కాలంలో అవినీతి నిరోధక శాఖకు పట్టుబడుతున్న కొందరు ప్రభుత్వ అధికారుల ఆస్తులను చూస్తే వీరు వెలగబెడుతున్నది నిజంగా ప్రభుత్వ ఉద్యోగమా లేక కార్పొరేట్ కంపెనీలను నడుపుతున్నారా అనే సందేహం రాక మానదు. అంతలా ఉంటున్నాయి వీరి ఆస్తులు. లంచావతారులపై ఫిర్యాదుల ఆధారంగా నిఘా ఉంచుతున్న ఏసీబీ వారిని వలపన్ని పట్టుకుంటోంది.

## అమెరికా ప్రణాళికలను తిప్పికొట్టేందుకు

### ఐక్యంగా పోరాడాలన్న అయతొల్లా ఖమేనీ



ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరోసారి అమెరికా, ఇజ్రాయెల్‌లపై తీవ్రంగా మండిపడ్డారు. తమను లొంగదీసుకోవడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండించిన అయతొల్లా, దీనికి వ్యతిరేకంగా భాగస్వామ్య దేశాలన్నీ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు."ఏ పరిస్థితిలోనూ అమెరికాకు తలొగ్గేది లేదు" అని ఖమేనీ స్పష్టం చేశారు. తన అధికారిక వెబ్‌సైట్ ద్వారా చేసిన ప్రకటనలో, జూన్‌లో తమ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్, అమెరికాలు దాడి చేయడం తమను ప్రతీకార చర్యల వైపు నెట్టిందని పేర్కొన్నారు. తెహ్రాన్‌ను అస్థిరపరచాలనే లక్ష్యంతోనే అమెరికా ప్రణాళిక రూపొందించిందని ఆరోపించిన ఆయన, ఇజ్రాయెల్ దాడి చేసిన మరుసటి రోజే అమెరికా ఏజెంట్లు యూరప్‌లో సమావేశమయ్యారని, ఇరాన్ పాలనపై చర్చించినట్టు తెలిపారు. అంతిమంగా అమెరికా ఆశయం ఇరాన్‌ను విధేయ దేశంగా మార్చడమేనని విమర్శించారు. అంతర్గతంగా దేశం ఐక్యంగా నిలబడిందని, సైన్యం, ప్రభుత్వం, ప్రజలు అందరూ కలిసి శత్రువులకు గట్టి బుద్ధి చెప్పారని అన్నారు. ఇరాన్ చూపిన ధైర్యాన్ని ప్రపంచం మొత్తం చూసిందని, అనేక దేశాలకు ఇరాన్ పట్ల గౌరవం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అంతర్గత విభేదాలను విదేశీ శక్తులు ఉపయోగించుకునే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. కాగా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీలతో ఇరాన్ మంగళవారం అణు చర్చల కోసం సమావేశం కానుంది. ఈ నేపథ్యంలో ఖమేనీ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## పెళ్లిపై లాలూ ప్రసాద్ యాదవ్‌తో మాటమంతీ

### కొనసాగుతోందన్న రాహుల్ గాంధీ



పాట్నా: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తన పెళ్లి గురించి సరదా వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో జరిగిన ఓ మీడియా సమావేశంలో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, రాహుల్ గాంధీ మధ్య చోటుచేసుకున్న సరదా సంభాషణ నవ్వులు విరజిమ్మింది.'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా అరారియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్‌కు ఇక పెళ్లి చేసుకోవాలని సూచించారు. దీనిపై పక్కనే కూర్చున్న రాహుల్ గాంధీ స్పందించారు. వెంటనే రాహుల్ మైక్ అందుకుని "ఆ సూచన నాకూ వర్తిస్తుంది" అంటూ నవ్వులు పూయించారు. తదుపరి తేజస్వీ స్పందిస్తూ, "ఇదే విషయాన్ని మా నాన్న లాలూ ప్రసాద్ యాదవ్ఎప్పటి నుంచో చెబుతున్నారు కదా" అని వ్యాఖ్యానించగా, రాహుల్ గాంధీ వెంటనే స్పందిస్తూ, 'అవును, దీనిపై ఆయన లాలూ ప్రసాద్ యాదవ్తో సంభాషణ కొనసాగుతోంది' అంటూ రాహుల్ చమత్కరించారు. రెండేళ్ల క్రితం పట్నాలో రాహుల్ గాంధీ పెళ్లిపై లాలూ ప్రసాద్ యాదవ్ తనదైన శైలిలో మాట్లాడి నవ్వులు పూయించిన విషయం తెలిసిందే. 'మా మాట విని పెళ్లి చేసుకో మేమంతా నీ బరాత్ వివాహం కు రావాలనుకుంటున్నాం. వివాహానికి విముఖత చూపుతుండటంతో మీ అమ్మ సోనియా గాంధీ ఆందోళన చెందుతోంది' అని లాలూ నాడు వ్యాఖ్యానించారు. తాజా సమావేశంలో ఇదే విషయాన్ని రాహుల్ ప్రస్తావనకు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. గంభీరమైన రాజకీయ చర్చల మధ్య నేతలు ఇద్దరు చేసిన ఈ హాస్యాస్పద వ్యాఖ్యలు అక్కడి ప్రజలను, మీడియా ప్రతినిధులను నవ్వించాయి.

## తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం

### ఉస్మానియా యూనివర్సిటీ



- **ఉస్మానియా యూనివర్సిటీని ప్రపంచంలోనే ఒక అద్భుతమైన విద్యాలయంగా తీర్చిదిద్దాలి...**
- **ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఎంత చేసినా తక్కువే అవుతుంది...**
- **నూతన హాస్టల్ భవనాలు, లైబ్రరీ రీడింగ్ రూమ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి...**
- **"విద్యా రంగానికి ఈ ఏడాది 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం...**
- **ఉస్మానియా కోసం వెయ్యి కోట్లు ఖర్చు చేయడానికి ఇబ్బందేమీ లేదు....**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ....**

హైదరాబాద్ : తెలంగాణ చరిత్రకు సజీవ సాక్ష్యమైన ఉస్మానియా యూనివర్సిటీని ప్రపంచంలోనే ఒక అద్భుతమైన విద్యాలయంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చరిత్రను నిక్షిప్తం చేసిన, తెలంగాణ పదానికే ప్రత్యామ్నాయంగా నిలిచిన ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఎంత చేసినా తక్కువే అవుతుందని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థినీ విద్యార్థుల కోసం నూతన హాస్టల్ భవనాలు, లైబ్రరీ రీడింగ్ రూమ్ నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే, కొత్తగా నిర్మించిన దుందుభి, భీమ హాస్టల్ భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఉస్మానియాను ఒక అద్భుతమైన వర్సిటీగా తీర్చిదిద్దడానికి ఇంజనీరింగ్ నిపుణులు, విద్యా శాఖ నిపుణలతో ఒక కమిటీని నియమించి సమగ్రమైన అంచనాలు రూపొందించాలని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా ని ఆదేశించారు. స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వర్సిటీల ప్రమాణాలను మించి ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దడానికి ఎన్ని నిధులైనప్పటికీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. "విద్యా రంగానికి ఈ ఏడాది 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం. ఉస్మానియా కోసం వెయ్యి కోట్లు ఖర్చు చేయడానికి ఇబ్బందేమీ లేదు. రాష్ట్రంలో వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం 20 వేల కోట్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి 500 కోట్లు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, పోలీస్ స్కూల్ కోసం వందల కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఉస్మానియా యూనివర్సిటీ కాలగర్భంలో కలవొద్దు. ఈ వర్సిటీ చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలవాలి. ప్రపంచ ప్రమాణాలతో అద్భుతమైన వర్సిటీగా రూపొందించడానికి ఏం కావాలో అడగండి. రాష్ట్ర సాధనలో ముందు భాగంలో నిలబడిన ఈ యూనివర్సిటీని గాలికొదిలేయడం సరికాదు. ఈ యూనివర్సిటీకి మరోసారి వస్తా. ఈసారి ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా సభ పెట్టుకుందాం. యూనివర్సిటీని అభివృద్ధి చేయడంలో నాకు చిత్తశుద్ధి ఉంది. అంచనాలు రూపొందించండి. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక భాగస్వామ్యం తీసుకున్న ఎంతో మంది విద్యార్థులు, నాయకులు ఇక్కడి నుంచి వచ్చిన వారే. తెలంగాణ సమాజానికి సమస్యలున్నా, సంక్షోభం వచ్చినా మొదట చర్చ జరిగేది ఉస్మానియా నుంచే ఆ సమస్య మాది అని భావించేదే ఈ నిలయం. చదువు ఒక్కటే ఈ సమాజాన్ని మార్చగలదు..అని ముఖ్యమంత్రి సవివరంగా మాట్లాడారు.

## మచ్చబొల్లారం దీన్ని బస్తీ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 25 మన వార్త :** అల్వాల్ సర్కిల్ 133వ డివిజన్ పరిధిలోని మచ్చ బొల్లారం దీన్ని బస్తీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే, డీజీఎం సాంబయ్యతో పాటు బీఆర్ఎస్ నాయకులు జావీద్, మహేష్, లడ్డు రెడ్డి, శోభన్‌తో కలిసి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ జావీద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ పహారాలో యూరియా టోకెన్లు...



**-యూరియా కొరత లేకుండా చూడండి రైతుల ఆవేదన....**

**చిన్న శంకరంపేట ఆగష్టు 25 (మన వార్తా ప్రతినిధి)** గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నామని మళ్లీ ఇప్పుడే యూరియా ఇబ్బందులు ఎదురవుతున్నాయని గత పది సంవత్సరాలలో యూరియా కోసం ఎప్పుడు కూడా తిప్పలి కాలేదని రైతులు వాపోయారు, చిన్న శంకరంపేట మండలం చందంపేట ప్రాథమిక సహకార సంఘానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం 6 గంటల నుండి పెద్ద ఎత్తున తరలివరీలో నిలబడ్డారు, రైతులకు టోకెన్లు పోలీస్ పహార మధ్య అందజేశారు టోకెన్లు ఒకచోట మందు బస్తాలు మరోచోట తీసుకోవడం జరగడంతో కొద్దిసేపు రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు, సొసైటీ పరిధిలో నాలుగు గ్రామాలు ఉండడంతో చందంపేట గ్రామానికి వచ్చిన యూరియాను గ్రామస్తులకే ఇవ్వాలని గ్రామస్తులు పట్టుపట్టారు దీంతో ఇతర గ్రామస్తులు మాకు కూడా ఎరువులు అందివ్వాలని వ్యవసాయ శాఖ అధికారులతో వాగ్నివాదానికి దిగారు, యూరియా కోసం ఉదయం 6 గంటలకు వెళ్లి వరుసలో నిలబడడం జరుగుతుందని, రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని గతంలో ఎన్నడూ కూడా యూరియా కోసం ఇబ్బంది పడ్డ రోజులు లేవని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని వారు తెలిపారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని యూరియా వచ్చిందని సమాచారం తెలిసే ఇంటి వద్ద పనులను వదులుకొని ఉదయం 6 గంటల నుండి సొసైటీ కేంద్రాల వద్దకు రావడం జరుగుతుందని వారు తెలిపారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని మరో రెండు రోజుల్లో అన్ని సొసైటీలకు యూరియా రావడం జరుగుతుందని ఈనెల 26వ తేదీ చిన్న శంకరంపేట, మదూరు, సొసైటీలకు యూరియా లారీలు రావడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, సొసైటీ సెక్రటరీ పాషా, సొసైటీ సిబ్బంది కృష్ణారెడ్డి సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## అపస్మారక స్థితిలో పడి ఉన్న వృద్ధుడిని ఆస్పత్రికి తరలింపు



**చందుర్తి, ఆగష్టు 25 (మన వార్త )** చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన ఎస్.కె గఫాషా 80 అనే వృద్ధుడు వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై అపస్మారక స్థితి లో గాయాలతో పడి ఉండడంతో చుట్టుపక్కల వాళ్ళు చూసి 108 కు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ లో వృద్ధుడిని చికిత్స నిమిత్తం వేములవాడ లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి గ్రామస్తులు తరలించారు. గ్రామస్తుల కథనం ప్రకారం వృద్ధుడు మాత్రల కోసం మెడికల్ షాప్ కు వెళ్లాడు. అనంతరం రోడ్డుపై స్పృహ లేకుండా పడి ఉన్నాడని వెంటనే అంబులెన్స్ కు సమాచారం అందించి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి గణేష్ నాయక్, పైలట్ తోట నరేందర్, గ్రామస్తులు ఉన్నారు.

## యూరియా కోసం రోడ్ ఎక్కిన రైతన్నలు...



**-యూరియా సమస్య తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రైతులు...**

**రామాయంపేట ఆగష్టు 25 (మన వార్త ప్రతినిధి)** ప్రభుత్వం యూరియా ఎరువుల కొరత లేదని చెబుతున్న మెదక్ జిల్లాలో మాత్రం యూరియా కోసం రైతులకు తిప్పలి తప్పడం లేదు, మెదక్ జిల్లాలో యూరియా కోసం ప్రతి రోజు ఏదో ఒకచోట ధర్నా రాస్తారోకలు చెయడం జరుగుతుందని అధికారులు స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రైతుల కోరారు, రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో యూరియా కోసం రైతన్నలు రోడ్ ఎక్కారు, మెదక్ ఎల్కతుర్తి రోడ్డుపై ధర్నా రాస్తారోకో చేపట్టారు, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని ఆందోళనకారులను శాంతింప చేసి ఆందోళన విరమింప చేశారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కోనాపూర్ సొసైటీకి యూరియా రాకపోవడంతో రైతులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు, ఉదయం నుండి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నామని కోనాపూర్ సొసైటీకి రావాల్సిన యూరియా ఎక్కడికి వెళ్ళిపోతుందని సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు యూరియా ఎందుకు అందివ్వడం లేదని వారు ప్రశ్నించారు, సొసైటీ ద్వారా ఒక యూరియా బస్తా 275 రూపాయలకు విక్రయిస్తే అదే యూరియా బస్త బ్లాక్లో 600 రూపాయలకు విక్రయిస్తున్నారని దీంతో రైతులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కోనాపూర్ సొసైటీకి వెంటనే యూరియా మందును సరఫరా చేయాలని వారు కోరారు, పంటకు యూరియా వేసే సమయంలో యూరియా వేయకపోతే పంట దిగుబడి ఎలా వస్తుందని చేసిన అప్పులు తీర్చేది ఎలా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## సుజాతనగర్ మండల కేంద్రంలో బస్టాండు సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25( మనవార్త ప్రతినిధి)** సుజాతనగర్ మండల కేంద్రంలో బస్‌స్టాండ్, సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని అలాగే సుజాతనగర్ మండలంలోని నాలుగు గ్రామపంచాయతీలు సింగభూపాలెం, సుజాతనగర్ లక్ష్మీదేవి పల్లి, గరిబ్ పేట, గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇల్ల పట్టాలు ఇవ్వాలని, రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని కోరుతూ ఈ రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వివిధ అంశాలపై వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇస్తూ సులభ్ కాంప్లెక్స్ వెంటనే నిర్మాణం చేపడతామని, బస్టాండ్ నిర్మాణం కూడా ఏర్పాటు చేస్తామని,నాలుగు గ్రామపంచాయతీలో ఇంటి పట్టాలు వెంటనే ప్రారంభిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చెప్పడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ అధ్యక్షులుగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మాట్లాడుతూ సుజాతనగర్ మండలం గిరిజన ప్రజానీకం కలిగినటువంటి మండలము అని సుమారు 20,000 మంది ప్రజలు నివసించే గిరిజన ప్రాంతంలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో రెవిన్యూ, పోలీసు,బ్యాంకు ఇతరత్ర అవసరాలకు మండల కేంద్రంకి వస్తుంటారని ఈ తరుణంలో వారికి మూత్ర విసర్జన కోసం బయటికి వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా ఉందని ప్రజల సౌకర్యార్థం నిత్యం రద్దీగా ఉండే సుజాతనగర్ మండల కేంద్రంలో బస్టాండు ఏర్పాటు చేయాలని అదేవిధంగా సుజాత నగర్ మండలంలో అన్ని గ్రామ పంచాయతీ 20 సుమారు గా 16 గ్రామ పంచాయతీలకు ఇందిరమ్మ ఇళ్లు ఇంటి పట్టాలు ఇచ్చారు. కానీ సుజాతనగర్లో ఈ నాలుగు గ్రామ పంచాయతీలకు ఇందిరమ్మ ఇళ్లు ఇంటి పట్టాలు ఇవ్వలేదని ప్రభుత్వం ఇన్చార్జి మంత్రి సంతకం పేరు మీద ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఇది సరైనది కాదని కావాలనే ఉద్దేశపూర్వకంగా వామపక్షాలు బలమైన ప్రాంతంలో ఇవ్వకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని, రైతులకు సరిపడా యూరియా ఇవ్వలేక రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే పైన పేర్కొన్న సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర శ్రీనివాస్, భూక్య శంకర్,బాలు వెంకటేశ్వర్లు, చింతల శ్రీను, కుంచం రాంబాబు, వీర్ల ముత్తయ్య, కొంపల్లి ఐలయ్య,కుర్రం ముచ్చలరావు, కాట్రాల లక్ష్మీ,రాజబోయిన కనకమ్మ, చప్పిడి స్వరూప, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పై కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25 (మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో గత కొంతకాలంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ గళం మెత్తింది. అనేక రోజులుగా రైతులు ఇబ్బందులకు గురిచేస్తున్న సహాయ సహకార సంస్థ. యూరియా కొరత ఎందుకు ఏర్పడిందని రైతులను ఇబ్బందులకు గురిచేసే కార్యక్రమం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులపై చిన్నచూపు చూస్తున్నారని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మాయమాటలు చెప్పి రుణమాఫీ దేవుడు ఎరుగు యూరియాకి లైన్లో నిలబడు అనే నినాదంతో రైతులను మోసం చేశారని రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న ఈ పాలక వర్గం. ఎక్కడ చూసినా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రైతుల గోస కన్నీరు మున్నీరుగా వినిపిస్తుంది. పంట పండాలన్న మొక్క ఎదగడానికి ఎరువులు అవసరమని వారు ఎరువుల కోసం లైన్లో క్యూలు కడుతుంటే వారిపై జాలీ దయ చూపని రేవంత్ రెడ్డి. సహకార సంస్థలు యూరియా తీసుకోవాలంటే రైతు తప్పనిసరిగా ఆధార్ కార్డు అవసరమని వారు పెట్టిన నిబంధనకు రైతులు అనేక ఇబ్బందులు పడుతూ ఒక్క రైతుకు ఒక్క యూరియా కట్ట మాత్రమే అనే నినాదంతో ఈ ప్రభుత్వం పని చేస్తుందని సకాలంలో రైతు పంటకు ఎరువు అందించకపోతే మొక్క ఎదుగుదల లేక రైతుకు లక్షల రూపాయలు నష్టం వాటిల్లే పరిస్థితి ఉందని రైతులకు సరైన సమయంలో రైతులు సరఫరా చేయక పోతే రాబోవు రోజుల్లో రైతు పక్షాన బిఆర్ఎస్ పార్టీ నిలబడి కలబడి పోరాడుతుందని వారు అన్నారు క్యూలైన్లో నిల్చొని యూరియా కోసం ఎదురుచూసే రోజులు వస్తాయని ఎప్పుడు కలలో కూడా అనుకోలేదని బిఆర్ఎస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతులు కోసం 10 సంవత్సరాల పరిపాలనలో ఏ ఒక్క రైతు కూడా రోడ్డు ఎక్కి ఎరువుల కోసం ఇబ్బందులు పడలేదని. రైతే రాజు అంటూ రైతులను పూర్తిగా మోసం చేసిన ఈ కాంగ్రెస్ పార్టీకి సరైన గుణపాఠం తప్పదని బిఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండలంలో పెద్ద ఎత్తున గలమెత్తి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ కు రైతులు వినతి పత్రం సమర్పించి వారి గోడును విన్నవించారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల రైతులు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల వీరయ్య ఆత్మ కమిటీ చైర్మన్, లావుడియా సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి, పెద్ద మల్ల నరేంద్ర ప్రసాద్ రైతు సమన్వయ జిల్లా నాయకులు, మహిళా నాయకురాలు కనుకుంట్ల రాములమ్మ, కత్తి బాలకృష్ణ, మాలోత్ కుమార్, భానోత్ బాలాజీ, ముస్లిం మైనారిటీ యువజన నాయకులు ఇర్ఫాన్, రాఘవపురం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటనారాయణ, తుంపూరి రాములు, సునీత, చిట్టూరి సుధీర్ బాబు, ఉప్పనపల్లి ప్రసాద్, మాచిన శ్రీకాంత్, గాజుల కృష్ణ, కార్తీక్ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పంపిణీ చేసిన రామాయంపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ...

**రామాయంపేట ఆగష్టు 25(మన వార్తా ప్రతినిధి)**

రామయంపేట ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక నవరాత్రుల 75వ వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా రామాయంపేట ఆర్య వైశ్య సంఘ భవనం లో కలకత్తాలోని కాళీమాత నుండి తీసుకువచ్చిన గంగ మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా రామాయంపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ మహిళా నాయకులు, ఆర్యవైశ్య మహాసభ నాయకులు మాట్లాడుతూ బుధవారం నుండి నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని, గత 75 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం కూడా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని, ఈ సంవత్సరం వజ్రోత్సవ కార్యక్రమాలు 9 రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వారు తెలిపారు, ముఖ్యంగా మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరనాన్నీ రక్షిద్దామనే నినాదంతో కలకత్తా కాళీమాత నుండి తెచ్చిన మట్టితో వినాయక ప్రతిమలను తయారుచేసి ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు, తొమ్మిది రోజుల పాటు నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సవాలకు పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు, వినాయకుడి కృపా కటాక్షాలతో ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని రామాయంపేట ప్రజలతోపాటు మండల ప్రజలంతా కూడా బాగుండాలని వారు కోరుకున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పల్లెర్ల రమేష్, కోశాధికారి గుండు సత్య నారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులుమండల అధ్యక్షులు సూధం మల్లేశం, వాసవి మాత ప్రధాన కార్యదర్శి యెనిశెట్టి అశోక్ ఆర్య వైశ్య మహిళా అధ్యక్షురాలు యెనిశెట్టి శ్రీవాణి ప్రధాన కార్యదర్శి బొమ్మర్ల లావణ్య కోశాధికారి గుండు శ్యామల, కొండూరి మౌలిక, ఎర్రం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## తప్పని తిప్పలు యూరియా కోసం బారులు తీరిన రైతులు...



**చేగుంట ఆగష్టు 25(మన వార్తా ప్రతినిధి)** వారం రోజులుగా యూరియా కోసం తిప్పలు పడడం జరుగుతుందని ఉదయం 5 గంటల నుండి వరుసలో నిలబడి ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు వాపోయారు, చేగుంట మండల కేంద్రంలో యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం ఐదు గంటల నుండి క్యూలో నిలబడ్డారు వ్యవసాయ అధికారులు రైతులను లైన్లో ఉంచి ఒక్కరికి ఒక్క యూరియా సంచి చొప్పున పోలీసుల పహారా మధ్య టోకెన్లను అందజేశారు,మహిళ రైతుల సైతం ఉదయం 5 గంటల నుండి వరుసలో ఉన్నామని ఇంటి వద్ద పనులు వదులుకొని యూరియా కోసం పడిగాపులు కాస్తున్నామని వాపోయారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా యూరియా కోసం తిప్పలు తప్పడం లేదని, ఐదు ఎకరాలు ఉన్న రైతుకు కూడా ఒకే సంచి ఇవ్వడంతో ఇబ్బందులకు గురవుతున్నామని, యూరియా వేసే సమయానికి పంటకు యూరియా వేయకపోతే దిగుబడి ఎలా వస్తుందని, పది రోజులుగా యూరియా కోసం ఉదయం 5 గంటల నుండి వరుసలో నిలబడి ఇంటి వద్ద ఉన్న పనులన్నీ కూడా వదులుకొని రావాల్సి వస్తుందని రైతులు వాపోయారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు యూరియా తిప్పలు లేకుండా చూడాలనిహొవారి కోరారు.

## మల్కాజ్గిరిలో పెండింగ్‌లో ఉన్న షాదీ ముబారక్ చెక్కు జారీ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 25 మన వార్త :** మల్కాజ్గిరి నియోజకవర్గానికి చెందిన యూనుస్ కుమార్తెకు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న షాదీ ముబారక్ చెక్కు చివరికి జారీ అయింది. ఈ ప్రక్రియలో స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా సహకరించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్న మహమ్మద్ జావీద్‌కు కూడా యూనుస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. యూనుస్ కుటుంబం మాట్లాడుతూ మా సమస్యను దీర్ఘకాలం తరువాత పరిష్కరించడంలో సహకరించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి, మహమ్మద్ జావీద్ కి మా ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అఫ్జల్, వెంకటేష్, శోభన్,పాల్గొన్నారు.

## అల్వాల్ మండలంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ సర్కిల్, ఆగస్టు 25 మన వార్త :** అల్వాల్ మండల రెవెన్యూ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్లు, ఎమ్మార్వోతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అల్వాల్ మండల పరిధిలోని 48 కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాములు, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రభుత్వం పేదల ఆర్థిక భారం తగ్గించేందుకు అమలు చేస్తున్న ఈ పథకాలు మరింత కుటుంబాలకు చేరేలా కృషి చేస్తాం. ప్రతి అర్హుడికి న్యాయం జరుగుతుంది అనిహొహామీ ఇచ్చారు.

## బీరప్ప గుడి స్థలం కబ్జా ఆగ్రహంతో ధర్నాకు దిగిన స్థానికులు




**కీసర ఆగస్టు 25 (మన వార్త ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు రామకృష్ణ నగర్ కాలనీ లో బీరప్ప గుడి స్థలం సర్వే నంబర్ 64 ,66, 74, 75 ,76 ,77 లోగల 529 గజాలు కబ్జాపై మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు నాగారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. గతంలో గ్రామపంచాయతీ ఉన్నప్పుడు కూడా అట్టి స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడం జరిగింది, అంతేకాకుండా మున్సిపాలిటీ అయిన తర్వాత కూడా గతంలో అట్టి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడం జరిగింది కానీ ఇప్పుడు అక్రమ నిర్మాణదారులకు అధికారులే మద్దతు తెలుపుతున్నట్టు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇవే కాకుండా రోడ్డు స్థలాలు పార్కు స్థలాలు కబ్జా జరుగుతున్నప్పటికీ నాగారం మున్సిపాలిటీ నుండి ఎలాంటి స్పందన లేకపోవడం విచిత్రం. అధికారులే కబ్జాదారులతో కలిసి కుమ్మక్కయ్యారని స్థానిక ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు బీరప్ప గుడి స్థలంపై రెండు నెలల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం పై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,అంతేకాకుండా పార్కు కబ్జాలపై మేము ఎలాంటి చర్యలు తీసుకోలేమని నాగారం మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆవేదవ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయం ముందు కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలతో భారీ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. కమిషనర్ వెంటనే రావాలని గుడి స్థలంపై స్పందించాలని డిమాండ్ చేయడం జరిగింది,లేనియెడల ఈ ధర్నా కార్యక్రమాన్ని మరింత విపరీత రీతిలో చేపడతామని తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, బిజెపి యువజన నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి,కాలనీ ప్రెసిడెంట్ రామకృష్ణ యాదవ్, యాదగిరి, సంతోష్ గౌడ్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి అభివృద్ధి మౌలిక వసతుల కల్పన ప్రధాన ధ్యేయం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 25 మన వార్త :** మల్కాజ్గిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన ద్వారానే ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మచ్చబొల్లారం డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్‌లో త్రాగునీటి పైప్‌లైన్ అభివృద్ధి పనులు రూ. 7.5 లక్షల వ్యయంతో ప్రారంభించారు. తిరుమల ఎన్‌క్లేవ్, భాగ్యనగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు రూ. 8 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ సాంబయ్య, స్థానిక కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. మల్కాజ్గిరి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే నా ప్రాధాన్యత. ప్రతి కాలనీలో త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అవసరాల పరిష్కారమే అభివృద్ధి దిశగా తీసుకెళ్లే మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, అమీనుద్దీన్, యాదగిరి గౌడ్, సురేష్ భాగ్యానంద్, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, హేమంత్ పటేల్, శ్రీనివాస్, సూర్యప్రకాశ్ రెడ్డి, మహేష్, జావీద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, సాయి రెడ్డి, మల్లారెడ్డి, కవిత, పుష్పతో పాటు మహిళలు, యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి ఏబీవీపీ డిమాండ్




**మేడ్చల్ జిల్లా,ఆగస్టు 25 మన వార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కూకట్ పల్లి విభాగ్, చింతల్ నగర శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగ్ కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ 'గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల కానందువల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పది సంవత్సరాల పాటు పాలన సాగించిన ఫామ్‌హౌస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని చెప్పి విఫలమైంది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తోంది. ప్రజా పాలన పేరుతో ఢిల్లీ పెద్దలకు సద్దులు మోస్తూ విద్యా రంగాన్ని విస్మరించడం సిగ్గుచేటు" అని విమర్శించారు. అలాగే "ఈ సంవత్సరం రాష్ట్ర బడ్జెట్‌లో విద్యాశాఖకు కేవలం 7 మాత్రమే కేటాయించారు. అంతే కాకుండా విడుదల చేయాల్సిన రూ. 8312 కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను ఇప్పటికీ విడుదల చేయలేదు. ఫలితంగా చిన్న విద్యాసంస్థల నుండి విశ్వవిద్యాలయాల వరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. 1200 మంది విద్యార్థుల ప్రాణ బలిదానంతో ఏర్పడిన ఈ తెలంగాణ మళ్లీ విద్యార్థుల ఆర్తనాదాలకు కారణమవుతుందా?" అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోతే ఏబీవీపీ తీవ్ర ఉద్యమానికి సిద్ధమై ఉందని నగేష్ హెచ్చరించారు. ఫామ్‌హౌస్ ప్రభుత్వానికి పట్టిన గతే, ఈ ప్రభుత్వానికీ తప్పక పడుతుంది. తస్మాత్ జాగ్రత్త అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రియాంక, భాగ్యనగర్ మహానగర్ సభ్యురాలు లక్ష్మి, జిల్లా గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న, నగర కార్యవర్గ సభ్యురాలు జ్యోతి, అలాగే స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ జీ.దేవేందర్ రెడ్డి కి ఏఎస్ఐగా పదోన్నతి




**ఇల్లంతకుంట,ఆగస్టు 25 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న జీ.దేవేందర్ రెడ్డి ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ ఆధ్వర్యంలో స్టార్‌ను బహూకరించి అభినందనలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ,విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత ఉంటే ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రతి ఒక్కరికి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన దేవేందర్ రెడ్డి ఉన్నతాధికారులపై కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ,భవిష్యత్తులో మరింత అంకితభావంతో విధులు నిర్వర్తిస్తానని తెలిపారు.

## ఎర్రవల్లి ఫార్మ్‌హౌస్‌లో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 25 మన వార్త :** ఎర్రవల్లి ఫార్మ్‌హౌస్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ నాయకత్వం ఎల్లప్పుడూ సహకారం అందిస్తోంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మా ప్రాధాన్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, వెంకన్న, అమీనుద్దీన్, డోలి రమేష్, భాగ్యానంద్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో ఉంచొద్దు



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.....**

**హనుమకొండ ఆగస్టు25(మనవార్త ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లో ఉండకుండా, వాటిని త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ,ఇందిరమ్మ ఇండ్లు,పింఛన్లు,తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు జిల్లా కలెక్టర్ కు అర్జీలను అందించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు తమ అభిప్రాయాలను,సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులను అర్జీలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు చెప్పిన అభిప్రాయాలను కలెక్టర్ వింటూ వినతి పత్రాల్లోని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 177 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,డిఆర్ఓ వై వి గణేష్,డిఆర్డిఓ మేన శీను,హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ కె.నారాయణ,ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## మండల్ కమిషన్ సిఫారసుల అమలుతోనే సామాజిక న్యాయం




**హనుమకొండ సుబెదారి ఆగస్టు 25(మనవార్త ప్రతినిధి):**మండల్ కమిషన్ సిఫారసులతోనే ఇతర వెనకబడిన తరగతులకు కేంద్ర విద్యాఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ సుంకర జ్యోతి అభిప్రాయపడినారు,డాక్టర్ తిరునహరి శేషు ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన బీపీ మండల్ 107వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ రెండవ వెనుకబడిన తరగతుల చైర్మన్ గా మండల్ కమిషన్ సిఫారసుల మేరకే ఓబీసీ లకి కేంద్ర విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు సాధ్యమైనాయని అభిప్రాయపడినారు,మండల్ కమిషన్ సిఫారసుల ప్రకారంగా కేంద్ర విద్యా ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి కానీ కేంద్ర విద్యా ఉద్యోగల లో ఓబీసీలకు రిజర్వేషన్లు 22 శాతానికి మించి దక్కటం లేదని అభిప్రాయ పడ్డారు.బీసీ నాయకులు డాక్టర్ తండు నాగయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన ఈ ఏడు దశాబ్దాల కాలంలో కాక కలేల్కర్ కమిషన్ రిపోర్ట్ కానీ మండల్ కమిషన్ రిపోర్ట్ కానీ జస్టిస్ రోహిణి కమిషన్ రిపోర్ట్ లను అమలు చేయటానికి ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం వలన ఓబీసీలకు అన్యాయం జరుగుతుందని అభిప్రాయబడినారు.మండల్ కమిషన్ నివేదికని పూర్తిస్థాయిలో అమలుపరచినప్పుడే దేశంలో సామాజిక న్యాయం సాధించబడుతుందని అభిప్రాయపడినారు,బిసి నాయకులు డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ మాట్లాడుతూ జనగణలో భాగంగా జాతి ఆధారిత కుల గణన జరగాలని కాక ఖలేల్కర్ కమిషన్ మండల్ కమిషన్లు సిఫారసు చేసినా ఆ దిశగా నిర్ణయాలు తీసుకోవటానికి ప్రభుత్వలకు ఏడు దశాబ్దాల సమయం పట్టిందంటే ఓబీసీల అభివృద్ధి సంక్షేమం పట్ల ప్రభుత్వాల వైఖరి తేటతెల్లమవుతుందని విమర్శించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరుణాకర్,డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ వెన్నంపల్లి విజయకుమార్, డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ దాసు, డాక్టర్ శ్రీలత,డాక్టర్ రమేష్, డాక్టర్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓయుకు వచ్చే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదు



**– కేయు బిఆర్ఎస్వి,జాగృతి నాయకుల మండిపాటు...**

**కె యు ఆగస్టు25(మనవార్త ప్రతినిధి):**అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా కనీసం ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఏ మొహం పెట్టుకుని ఉస్మానియా గడ్డకు వస్తున్నావని నిప్పులు చెరిగిన విద్యార్థి నాయకులు యూనివర్సిటీ బిఆర్ఎస్వీ ఇంచార్జి డా.జెట్టి రాజేందర్,జాగృతి జిల్లా అధ్యక్షులు డా.శ్రీశైలం,బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్.నిర్బంధాల నడుమ చేసే పాలన మీ ప్రభుత్వ వినాశనానికే అంటూ హితబోధ.అధికారం కోసం యువతను రెచ్చగొట్టి, గద్దెనెక్కినంక రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను నయవంచన చేసిన వంచకుడు రేవంత్ రెడ్డి.ఆనాడు ముఖ్యమంత్రి హెూదాలో కేసిఆర్ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల కోసం హాస్టళ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేస్తే.ఈనాడు ముఖ్యమంత్రిగా ప్రారంభం కోసం రావడం తప్పా ఉస్మానియాకు చేసిందేమీ లేదు.విద్యకు బడ్జెట్ కేటాయింపులు 15 శాతానికి పంచుతానన్న హామీ అమలు చేయకుండా,విశ్వవిద్యాలయల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా కేవలం మాటలతో కాలయాపన చేయడం తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఒక్క మంచి పని లేదని వారు విమర్శించారు.అధికారం కోసం 420 హామీలు ఇచ్చి,నిరుద్యోగులను మోసం చేసి, సీఎం నిర్బంధాల నడుమ ఉస్మానియా యూనివర్సిటీని సందర్శిస్తూ.ఓయు విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం దారుణమని ఖండించారు.తప్పకుండా విజ్ఞులైన తెలంగాణ విద్యార్థులు,సమాజం ఈ దగాకోరు పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారు అన్నారు.

## షన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలి...



**చేగుంట ఆగస్టు 25 (మన వార్తా ప్రతినిధి)**

చేగుంట మండలం లోని రేషన్ డీలర్ల సమస్యలపై తహసిల్దార్ శ్రీకాంత్ కు రేషన్ డీలర్ల సంఘం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలల బియ్యం ఒకేసారి పారదర్శకంగా ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పంపిణీ చేయడం జరిగిందని ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల రేషన్ డీలర్ల కమిషన్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అలాగే ఐదు నెలలుగా కమిషన్ రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ప్రభుత్వం వెంటనే కమిషన్ విడుదల చేయాలని మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు చిట్టబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివాకర్, కోయల్ కార్ హరి శంకర్, నగేష్, బాలయ్య శ్రీనివాస్ ,సంతోష్ ,యాదవ రెడ్డి ,రాము తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి



**–పాఠశాల ప్రత్యేక అధికారి మమత...**

**నార్సింగి ఆగష్టు25(మన వార్తా ప్రతినిధి)**

నార్సింగి కస్తూర్బా పాఠశాల లో తెలుగు ,హిందీ, ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో అతిథి ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి మమత ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టుకు సంబంధిత సబ్జెక్టు లో బి.ఎడ్ తో పాటు టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆగస్టు 27 లోపు మండల పరిధిలోని రెడ్డి పల్లి గ్రామ శివారులోని నార్సింగి కస్తూర్బా పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని మమత సూచించారు.

## 5 నెలల కమిషన్ విడుదల చేయాలంటూ రేషన్ డీలర్ల నిరసన...



**–కలెక్టర్ ఆర్డిఓ తాసిల్దార్ లకు వినతి పత్రాలు సమర్పణ....**

**–కమిషన్ తో పాటు 5000 గౌరవ వేతనం ఇవ్వాలి.....**

**–క్వింటాల్ కు 300 చెప్పున కమిషన్ విడుదల చేయాలి....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా మరియు మండల రేషన్ డీలర్లు రాష్ట్ర రేషన్ డీలర్ల అధ్యక్ష కార్యదర్శుల ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు ఎలుగల రాజయ్య , గౌరవాధ్యక్షులు మన్నె యాదగిరి , కోశాధికారి ఎడ్ల దర్శన్ రెడ్డి , మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్ , ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్ , కోశాధికారి నిమ్మల రమేష్ , ప్రచార కార్యదర్శి నోముల ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం రోజు స్థానిక తహసిల్దార్ , ఆర్డీవో , జిల్లా కలెక్టర్లకు ఐదు నెలల కమిషన్ విడుదల చేయాలని , కమిషన్ తో పాటు 5000 గౌరవ వేతనం ఇవ్వాలని , క్వింటాల్ బియ్యం పంపిణీ 300 చొప్పున కమిషన్ ఇవ్వాలంటూ తాసిల్దార్ కు ఆర్ డి ఓ కు కలెక్టర్కు నిరసనలు తెలుపుతూ వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఏప్రిల్ 2025 నుండి 1-08-2025 వరకు ఐదు నెలల కమిషన్ రేషన్ డీలర్లకు రాక రేషన్ డీలర్లు అద్దె కిరాయిలు , కరెంట్ బిల్లు , హమాలీ , కుటుంబ పోషణ గురించి కుటుంబం ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నామని , కావున మాకు రావాల్సిన కమిషన్ వెంటనే రాష్ట్ర కమిషనర్ ను ఒప్పించి మాకు రావాల్సిన కమిషన్ విడుదల చేయాలన్నారు. అలాగే ప్రతి డీలర్ కు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఇన్సూరెన్స్ కల్పించాలని , గత ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 5000/- గౌరవ వేతనం ఇస్తామని ప్రకటించారు , కానీ ప్రభుత్వం వచ్చి ఇరవై రెండు నెలలు వస్తున్న నేటి వరకు ఇంప్లిమెంటేషన్ చేయలేదు , క్వింటాల్ కు 300 రూపాయల చొప్పున కమిషన్ ఇంప్లిమెంట్ చేయలేదు , కావున మా యొక్క డీలర్ల ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకొని వాటిని వెంటనే ఇంప్లిమెంటేషన్ చేయాలన్నారు. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న రేషన్ షాపులలో తరుగుల కింద క్వింటాల్ కు ప్రభుత్వ జీవ ప్రకారం కిలో చొప్పున ఈపాస్ మిషన్ లో ప్రతినెల "డి.ఎస్" కార్యాలయంలో మేము అమ్మిన స్టాక్ ప్రకారం తరుగును తీసివేయాలన్నారు. లేనిపక్షంలో అధికారులు స్పందించని పక్షంలో రాష్ట్ర , జిల్లా , మండల వ్యాప్తంగా నిరసనను వెళ్ళు వెతుకుతాయని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బి. మంజుల , ఎం. ఎల్లేష్ , ఆర్. వెంకటేష్ , డి. మల్లయ్య , అమృతమ్మ , యు. రమేష్ , పి. అశోక్ , ఎం. కృష్ణ , జి. యుగంధర్ , వై. నారాయణరెడ్డి , పి.జహంగీర్ , బి. శ్రీనివాస్ , శివ శంకర్ , శేఖర్ , బాలకృష్ణ , ఎన్. రాజు , గణేష్ , రూపేష్ , ఆకుల శ్రీనివాస్ , నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దరఖాస్తుల కు ఆహ్వానం



**చేగుంట ఆగస్టు 25 (మన వార్తా ప్రతినిధి)**

చేగుంట మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంగ్లీష్, నర్సింగ్ పోస్టులకు అర్హత గలవారు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. స్కూల్ యజమాన్యం స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి మాట్లాడుతూ పీజీ సి ఆర్ టి ఇంగ్లీష్, పి జి సి ఆర్ టి నర్సింగ్ పోస్టులకి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపినారు. పి జి సి ఆర్ టి ఇంగ్లీష్ కు అర్హతలు సంబంధిత సబ్జెక్టులో పీజీ, బిఎడ్, టెట్ క్వాలిఫై అయినా అభ్యర్థులు అర్హులు అని, అలాగే పి జి సి ఆర్ టి నర్సింగ్ పోస్ట్ కి బీఎస్సీ నర్సింగ్ అర్హత గల వారు అని. ఈ పోస్ట్ లకు ఆసక్తి ఉన్న మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు సెల్ నెంబర్ 7660981739 కు సంప్రదించగలరు.

## మట్టి వినాయకులను ప్రతిష్టించుకోవాలి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి



**–ఏసీపి పి.ప్రశాంత్ రెడ్డి...**

**హసన్ పర్తి ఆగస్టు25(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హాసన్ పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమము పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పింగళి ప్రశాంత్ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కాజీపేట అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్,వి.చేరాలు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హాజరైనారు ముఖ్య అతిథులు ఏసీపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మనం జరుపుకునే పండుగల లో అతి పెద్ద పండుగ వినాయక చవితి పండుగని ఈ సందర్భంగా గణేష్ విగ్రహాలను నవరాత్రులు పూజించి చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుందని అయితే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో కెమికల్స్ వాడిన రంగులు రసాయనాలతో కూడిన విగ్రహములను పూజించి చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా నీరు కలుషితం అయిపోయి చెరువులో ఉండే ప్రాణులకు హాని జరగడమే కాకుండా మనకు మరియు పశువులకు పక్షులకు క్రిమి కీటకాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని కాబట్టి మట్టి గణపతి విగ్రహాలను పూజించి చెరువులో నిమజ్జనం చేయాలని తద్వారా మన మదర్ ఎర్త్ ను కాపాడుకోవాలని మన పూర్వీకులు పరిశుభ్రమైన వాతావరణము భూమిని మనకు అందించినారని మనం కూడా మన ముందు తరాలకు మంచి వాతావరణంతో కూడిన భూమిని అందించాలని అందుకు పర్యావరణహితంతో కూడిన మట్టి విగ్రహాలను పూజించాలని మీరు మీ చుట్టుపక్కల వారికి బంధుమిత్రులకు స్నేహితులకు తెలుపాలని గత 23 సంవత్సరముల నుండి సుజాత విద్యా నికేతన్ పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము 1500 మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి ఉచితంగా తల్లిదండ్రులకు,చుట్టుపక్కల గ్రామంలో పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అని ఇప్పటివరకు సుమారు 30 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం వారు చేస్తున్న ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాంకరణని అభినందిస్తున్నామని తెలిపరు. అంతేకాకుండా మనందరం కూడా నీరు గాలి భూమిని కలుషితం చేసేటువంటి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని విద్యార్థులకు సూచించారు.వారం రోజుల నుండి పాఠశాల విద్యార్థులు కష్టపడి ఈ మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయడం అభినందనీయమని భవిష్యత్తులో కూడా గణేశుని యొక్క ఆశీస్సులతో విద్యావంతులై ఉన్నత స్థాయికి ఎదగాలని సంస్కారవంతమైన జీవితం గడపాలని అన్నారు.అనంతరం 66 డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం 1500 మట్టి విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేయడం చాలా సంతోషమైన విషయమని ఈ పాఠశాల చేస్తున్నటువంటి పర్యావరణహిత కార్యక్రమాలను అనేక విద్యాసంస్థలు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం కూడా అనుకరించి ఈమట్టి విగ్రహాలను వినాయక చవితి పండుగ సందర్భంగా అందించడం జరుగుతుందని అందుకు మార్గదర్శకత్వం వహించినటువంటి పాఠశాల ప్రిన్సిపాల్ కృషిని అభినందిస్తున్న అభినందిస్తూ ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు ధన్యవాదములు తెలిపినారు అసంపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పాఠశాల యాజమాన్యం చేస్తున్న ఈ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ స్ఫూర్తిదాయకమైనటువంటి విషయమని మనందరం కూడా భవిష్యత్తులో వినాయక చవితి పండుగను మట్టి వినాయక విగ్రహాలతోనే జరుపుకోవాలని కోరినారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ గత 30 సంవత్సరముల నుండి పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో అత్యంత ముఖ్యమైనటువంటి కార్యక్రమము ఈ మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేయడం అని గత 23 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం1700 విగ్రహాలను తయారు చేయించి పంపిణీ చేస్తున్నామని ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు గాను జాతీయస్థాయిలో ఆరు పర్యావరణ మిత్ర అవార్డులు సాధించినామని ఇకముందు కూడా తల్లిదండ్రుల యొక్క సహకారంతోటి విద్యార్థులకు విద్యతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపరు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో సైబర్ మోసాల రక్షణపై అవగాహన...



**-హాజరైన కెనరా బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ అనురాధ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఆర్థిక సేవల శాఖ మార్గదర్శకాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం కూనూర్ , వలిగొండ మండలం ఆరూర్ గ్రామలలో జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం రోజు జననసురక్ష బీమా పథకాలు , స్వయం సహాయక సంఘాలు , వ్యవసాయ రుణాల మీద అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెనరా బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ అనురాధ హాజరైయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడమే కాకుండా , ప్రధాన మంత్రి జనధన్ యోజన ఖాతాలను తెరవడం , ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన , అటల్ పెన్షన్ యోజనలో నమోదు ప్రక్రియలపై దృష్టి సారించారు. అలాగే , ప్రస్తుత ఖాతాల రీ-కేవైసీ ప్రాముఖ్యత , సైబర్ మోసాల రక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది , సి ఎఫ్ ఎల్ సిబ్బంది సహకారంతో వేర్వేరు కౌంటర్ల ద్వారా బీమా పథకాల నమోదు నిర్వహించబడింది. బ్యాంకు , ఆర్బీఐ అధికారులు శిబిర నిర్వహణను పర్యవేక్షించి , ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి , ఆ ప్రాంతంలో బ్యాంకింగ్ సౌకర్యాల లభ్యతపై ఆరా తీశారు. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంకు , హన్మకొండ రీజినల్ మేనేజర్ శాంతి కుమార్ , లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ , అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి జంగా రెడ్డి , డీపీఎంలు ప్రభాకర్ , రవీందర్ , ఎస్ ఎస్ టి , ఎన్జీవో , సి ఎఫ్ ఎల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ , భువనగిరి మండల ఏపీఎం మల్లేశం , కెనరా బ్యాంకు కూనూర్ , భువనగిరి , ఆరూర్ మేనేజర్లు , స్వయం సహాయక సంఘాల మహిళలు , గ్రామస్థులు లీడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి మీరైనా ఓయూ విద్యార్థి సంఘాల మాటలను నమ్మి ముందుకు వెళ్లండి

**-గత ముఖ్యమంత్రి కెసిఆర్ ఓయూ అధికారుల మాయ మాటలను నమ్మి మోసపోయారు.**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 25, మనవార్త** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ



ప్రాంగణంలో విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ ల కాకుండా సోమవారం ఓయూకు వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇచ్చిన మాట మీద నిలబడే దమ్ముందా.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం 2014 నుండి ప్రస్తుత అకాడమీ వరకు విద్యార్థులు మెస్ బకాయిలను చెల్లించలేకపోవడం వలన యూనివర్సిటీ విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు సాధించారు కానీ, విద్యార్థులు మెస్ బకాయిలను చెల్లించలేని ఆర్థిక పరిస్థితుల వల్లన సాధించిన ఉద్యోగాలను కోల్పోవల్సి వచ్చింది. కొట్లాడి, పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ఏదైతే నీళ్లు, నిధులు, నియామకాలు కోసం కొట్లాడారో ఆ రంగాలలో గత నియంత ప్రభుత్వం వలన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోవలసి వచ్చింది. ఓయూలో పీజీ, పిహెచ్డి అడ్మిషన్ సాధించిన ప్రతి విద్యార్థికి ఉచిత మెస్ సౌకర్యం కల్పించాలి. కనీసము ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే మీరైనా యూనివర్సిటీలో ఉన్న అన్ని విద్యార్థి సంఘాలను, విద్యార్థులతో కలిస్తే యూనివర్సిటీ అభివృద్ధికి సంబంధించినటువంటి సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తారు. ఓయూ అధికారుల మాటలను నమ్ముకుంటే మిమ్మల్ని నట్టేట ముంచేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌశిక్, మహేష్, రమేష్,నిఖిల్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై ఎస్ఐ దాడి



**జహీరాబాద్, ఆగష్టు 25 (మన వార్త):** పేకాట ఆడుతున్న స్థావరం పై హద్నూరు ఎస్ఐ దోమ సుజిత్ దాడి చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం హద్నూర్ గ్రామ శివారులో సోమవారం మధ్యాహ్నం పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం అందడంతో ఎస్సై దోమ సుజిత్ తన సిబ్బందితో పేకాట శిబిరం పై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 3980/- రూపాయలు, 52 పేక ముక్కలను, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీన పరచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఎక్కడైనా పేకాట జూదము ఆడినట్లయితే చట్టరీత్య తగు చర్యలు తీసుకో బడునని ఆయన హెచ్చరించినారు.

## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం...




**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**-జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ.....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**
మట్టి గణపతులను ప్రతిష్ఠించడం వలన పర్యావరణం కాలుష్యం కాకుండా ఉంటుందని పర్యావరణ పరిరక్షణకు అందరము పాటు పడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. సోమవారం రోజు ఈ నెల 27 వ తేదీన వినాయక చవితి పండగను పురస్కరించుకొని జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ అధికారి ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ సహకారంతో జిల్లాకు సరఫరా చేసిన రెండు వేల వినాయక మట్టి ప్రతిమలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పూజలకు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి జల కాలుష్య నివారణకు సహకరించాలని అన్నారు. వివిధ రంగుల వినాయక ప్రతిమల ద్వారా వివిధ విషరసాయనాల వలన జలాన్ని శుద్ధి చేసే నీటిలోని క్రిమి కీటకాలు చనిపోయే ప్రమాదం ఉన్నందున



విధిగా మట్టి ప్రతిమల ను వినియోగించి జల కాలుష్య నివారణకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమం రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు భాస్కరరావు , జెడ్పి సీఈవో శోభారాణి , జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జి క్యూటివ్ వెంకన్న , బీసీ సంక్షేమ అధికారి సాహితి , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన చట్టాలను ఏజెన్సీ ప్రాంతాలలో పకడ్బందీగా అమలు చేయాలి



**-లిదీనిని తీవ్రంగా ఖండించిన సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25( మనవార్త ప్రతినిధి,)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మండిపడ్డారు, ఏజెన్సీ చట్టాలను కాపాడాలని ప్రత్యేక ఏజెన్సీ అధికారిగా భద్రాచలం ఐటీడీఏ పిఓ గారిని ప్రభుత్వం నియమించడం జరిగింది కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ చట్టాలు ఎక్కడ కూడా అమలుకు నోచుకోవడం లేదనీ దినికి గల ప్రధాన కారణం ఐటీడీఏ భద్రాచలం పిఓ అని అన్నారు,1/70 యాక్టు, పీసా చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజనేతరులకు సహకరిస్తున్నారని మండిపడ్డారు, గిరిజనులకు దక్కాల్సిన గ్రామపంచాయతీలలో ఉన్నటువంటి చైర్మన్ పదవులు అదేవిధంగా ఉద్యోగ అవకాశాలు అన్నీ కూడా గిరిజనులకు రానివ్వకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, భారత రాజ్యాంగంలో ఉన్న గిరిజన చట్టాలను ఏజెన్సీ ప్రాంతాలలో పకడ్బందీగా అమలు జరిగితే ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నటువంటి చైర్మన్ పదవులతో పాటు మిగతా ఉద్యోగ అవకాశాలు అన్నీ కూడా గిరిజనులకే దక్కుతాయని అన్నారు కానీ వాటిని అమలు చేయాల్సిన అధికారులే దగ్గరుండి మరి గిరిజనేతరులకు సహకరిస్తూ గిరిజనులకు దక్కాల్సిన పదవులు అన్నీ కూడా గిరిజనేతరులకు కేటాయిస్తున్నారని అన్నారు ఏజెన్సీ హక్కులను కాలరాయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు ఇప్పటికైనా ఏజెన్సీ హక్కులను ఐటీడీఏ భద్రాచలం పిఓ కాపాడాలని లేనిపక్షంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఇల్లంతకుంటలో బీజేపీ నాయకులు పిసిసి మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం




**ఇల్లంతకుంట, ఆగష్టు 25 (మన వార్త ప్రతినిధి):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ పై పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ,భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బిజెపి నాయకులు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ అన్నారు,"పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న యాత్ర జనహిత యాత్ర కాదు, పిచ్చి యాత్ర. కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ను ఖతం చేసే యాత్ర."అంతేకాక,జగిత్యాల,చొప్పదండి,కరీంనగర్ లో దొంగ ఓట్లు వేయడం వల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడం కరీంనగర్ ప్రజలను అవమానించడం అని స్పష్టంగా చెప్పారు. మహేష్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. భూమల్ల అనిల్ కుమార్,"బండి సంజయ్ బీసీ కాబట్టి బిజెపి అధ్యక్ష పదవి నుండి తొలగించబడ్డారని మహేష్ గౌడ్ చెప్పినప్పటికీ,ఇప్పుడు ఆయన మాట మార్చి దేశ్ ముక్, దొర అంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. మహేష్ గౌడ్ ను ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలనిపించనంత వేగంగా, కరీంనగర్ ప్రజలకు ఏమి చేయాలో బండి సంజయ్ సూచిస్తున్నాడు"అన్నారు. అతను,"ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పాటించకుండా,కరీంనగర్ ప్రజలకు వెన్నుపోటు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్. ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు అందించిన ఘనత బండి సంజయ్ కు చెందుతుంది. కానీ ఈ 20 నెలల పాలనలో కాంగ్రెస్ ఒక్క గ్రామ పంచాయతీకి కూడా నయా పైసా ఇవ్వలేదు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నాగ సముద్రాల సంతోష్,రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,జిల్లా నాయకులు మామిడి హరీష్,బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు,క్రియాశీల సభ్యులు పినికాసి అనిల్,ఎగుర్ల శ్రీనివాస్,ఆంజనేయులు పాల్గొన్నారు.

## జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుకి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేత



**-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్...**

**కుత్బుల్లాపూర్, ఆగష్టు 25(మన వార్త ప్రతినిధి రాజు)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుని కోరారు. హైదరాబాద్‌లోని మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో సోమవారం కలిసి పలు అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి నిధుల నుండి 25కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. గతంలో ఇదే విషయంపై మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. త్వరతగతిన నిధులను మంజూరు చేయాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి కొరకై వెంటనే నిధులను మంజూరు చేసేందుకు అధికారులకు సూచిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు తెలిపారు.

## జర్నలిస్టుల సంక్షేమం టీయుడబ్ల్యూజే(ఐ జె యు) తోనే సాధ్యం




**-వచ్చేనెల ఐదు వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి...**

**-జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ........**

కుత్బుల్లాపూర్ఆగష్టు 25(మన వార్త ప్రతినిధి రాజు)
జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ లిస్టు సంఘం (టి యు డబ్ల్యు జె ) నిరంతరం పాటుపడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. సోమవారం సూరారంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జరిగింది. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం పటిష్టత కోసం సభ్యులు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ సభ్యులుగా నమోదు చేయాలని సూచించారు. సంఘంలో సభ్యులైన వారి వివరాలు కార్మిక శాఖలో నమోదు చేయించబడతాయని తెలిపారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఐక్యమత్యంతో ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సాయిబాబాలు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపుమేరకు కార్యవర్గ సభ్యులంతా సభ్యత నమోదులను చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదుకు బాధ్యులను వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రా చారి, దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, స్థానిక సభ్యులు గ్రంథాలు, రాజేందర్, కృష్ణ గౌడ్, శాంతన్, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను తొలగించాలి.....




**-సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాన్...**

**నిజాంపేట్, ఆగష్టు 25(మన వార్త ప్రతినిధి రాజు)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 లో వున్న స్థలం కబ్జా చేసి నిర్మించిన రెండు విల్లల అక్రమ నిర్మాణాల పై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాఅడిషనల్ కలెక్టర్ విజేయందర్ రెడ్డికి పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ -3 బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 ను కబ్జా చేసి సర్వే నెంబర్ - 274 లో పత్రాలతో పర్మిషన్న తీసుకొని అక్రమ నిర్మాణలను చేపడుతున్నారు అని అన్నారు. నిజాంపేట్లో ప్రవేటు స్థలం పత్రాలు చూపెడుతూ ప్రభుత్వ స్థలలను కబ్జా చేయడం సర్వ సాధారణంగా మారింది అని అన్నారు. బాచుపల్లి తహసీల్దార్ ఫుల్ సింగ్ కి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను చందర్ కి మున్సిపల్ కమిషనర్ షబ్బీర్ అలీకి టౌన్ ప్లానింగ్ సరితకి అనేక సార్లు పిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు. అటి కబ్జా దారులకు స్థానిక అధికారులే సహకరిస్తున్నారు అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు అని అన్నారు. కనుక వెంటనే పై కబ్జా, అక్రమ నిర్మాణాలు తొలిగించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హేచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశి.యాదయ్య, పీ.దాస్తగిరి, బి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో సోమవారం రోజు నిర్వహించిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్ట్రీట్ ఫుడ్ ఆహార పదార్థాలను స్టాల్స్ రూపంలో ఏర్పాటు చేయగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మండల నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రజా పాలనలో ముందుకు వెళుతున్నారని ప్రతి రంగంలో మహిళలకు ప్రతి పథకంలో మహిళలకు ఈ ప్రభుత్వంలో పెద్దపీట వేస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...



**-వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీల స్వీకరణ.....**

**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను , జిల్లా కలెక్టర్ , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 44 , జిల్లా పంచాయతీ 7, ఆలేరు మున్సిపాలిటీ , భువనగిరి మున్సిపాలిటీ , విద్యా , డి ఆర్ డి ఓ , దేవాదాయ , సర్వే ల్యాండ్ , కోపరేటివ్ , సివిల్ సప్లై శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో ఆన్‌లైన్ తరగతుల పర్యవేక్షణ...



**-విద్యార్థుల సమస్యలు,మార్గదర్శకత్వం,అవగాహన..**

**ఇల్లంతకుంట,ఆగస్టు 25 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా,ముఖ్యమంత్రి ఆదేశాలతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా విద్య అందించడానికి మంత్రివర్యులు సీతక్క వారి సూచనలతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఐఏఎస్ కార్యక్రమంను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐఐట నీట్ ఫౌండేషన్ తరగతులను ఆన్లైన్ ద్వారా పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా,మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ శ్రీమతి బోనాల రోజా సోమవారం ఇల్లంతకుంట మండలంలోని మోడల్ స్కూల్,కస్తూరిబా గాంధీ విద్యాలయం,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం,ఆన్లైన్ క్లాసులు వినడంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించడం జరిగింది. కార్యక్రమాన్ని మరింత మెరుగ్గా నిర్వహించడానికి ఇంటర్నెట్ సదుపాయాలను విస్తరించడం,ఉపాధ్యాయులు పర్యవేక్షణలో విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇవ్వడం,పిల్లలతో ముచ్చటించి బాడ్ టచ్,గుడ్ టచ్ గురించిన అవగాహన కల్పించడం,క్రమశిక్షణతో చదువుకోవడం,తల్లిదండ్రులకు పాఠశాల గౌరవం పెంచడం వంటి అంశాలపై దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి కలెక్టర్ సందీప్ కుమార్ 206 దరఖాస్తుల రాక



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు - 25 ( మన వార్త ప్రతినిధి )** ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 206 వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 77, గృహ నిర్మాణ శాఖకు 30, డీఆర్డీఓకు 26, జిల్లా విద్యాధికారి కార్యాలయం 12, శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో కు 9, ఉపాధి కల్పన శాఖకు 8, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్డీసీకి 6 చొప్పున, మైనార్టీ సంక్షేమ శాఖ, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి ఐదు చొప్పున, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 4, ఎస్పీ ఆఫీస్ కు 3, జిల్లా వ్యవసాయ అధికారి, డీసీఎస్ఓ, ఎల్డీఎం, జిల్లా నీటి పారుదల శాఖ, జిల్లా రవాణా శాఖకు రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఎస్సీ కార్పొరేషన్, డీవైఎస్ఓ, డిస్ట్రిక్ట్ వెటర్నరీ కార్యాలయం, ఈ డీ ఎంకు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి అంటే కమిట్ మెంట్ కాదు: కడియం అంటే కట్లపాము



**-ఏనుగుల రాకేష్ రెడ్డి...**

**హనుమకొండ ఆగస్టు25(మనవార్త ప్రతినిధి):** హైదరాబాద్ తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాకేష్ రెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్ల సీనియారిటీ అని చెప్పుకుంటూ ఎమ్మెల్యేగా గెలిచి నెలరోజుల్లోనే కూతురికి ఎంపీ టికెట్ తీసుకొని పార్టీ పిరాయించి ఓరుగల్లు పరువు తీసారు. కడియం శ్రీహరి తక్షణమే రాజీనామా చేసి స్టేషన్ ఘనపూర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. కడియం లాంటి కలుపు మొక్కలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కి గడ్డిమందు కొట్టే అవకాశం వచ్చింది. కడియం పార్టీ మారింది నియోజకవర్గ అభివృద్ధి కోసం కాదు. తన అభివృద్ధి కోసమే స్టేషన్ ఘనపూర్ గులాభి జెండా అడ్డా ఎప్పుడూ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ గెలవడం ఖాయం కడియం అనే కట్లపాము ఇన్నాళ్లు కాంగ్రెస్ గూట్లో జొర్రి దాక్కుంది. కానీ,ఎక్కడున్నావమ్మా అంటే ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్న అనీ తలతిక్క సమాధానం చెప్పింది. కానీ,ఆ బొక్కలో పచ్చిగడ్డితో పొగవేసి అష్టదిగ్బంధనం చేస్తే వేరేదారి లేక నేను కాంగ్రెస్ లో చేరాను ఇందులో చేరి ఏడాది అవుతుందని కూని రాగం తీస్తుంది. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ లో చేరాను అంటున్న కడియం శ్రీహరి ఈ ముక్క మరి చేరిన రోజే ఎందుకు చెప్పలేకపోయారు. ఒక ఉప ముఖ్యమంత్రి గా చేసిన నాయకుడు,జిల్లాలో సీనియర్ నాయకుడు వచ్చుడానికి తప్పనిసరి అనుకూల నిర్ణయం వైపే మొగ్గు చూపాను. కానీ,ఆకరికి మీరే ఎమ్మెల్యేగా గెలిచి,అనైతికంగా,అత్యంత కుట్రపూరితంగా మీ కూతురికి ఎంపీ టికెట్ ఇచ్చి అన్నిరకాలుగా అండగా నిలిచిన తర్వాత ఊసరవెల్లిలాగా మీరు రంగు మార్చిన తీరు విస్మయానికి గురిచేసింది. మీలాంటి వాళ్లను చూసి మన ఓరుగల్లు తల దించుకుంటుంది. నోటికాడి ముద్దను దానం చేసే మన ఓరుగల్లు ప్రజలు ఈ నయవంచనను సహించరు. భవిష్యత్ లో నీలాంటి కట్లపాములు మళ్ళీ పురుడు పోసుకోకుండా ఈ పోరాటాల పురిటిగడ్డ ఓరుగల్లు గట్టి సందేశాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఖబడ్దార్ కడియం ఓటనే పోటుతో మీ రాజకీయ దుర్బుద్ధికి సమాధి కట్టడానికి ఓరుగల్లు సిద్ధంగా ఉంది. ఉద్యమానికి ఊపిరూదిన స్టేషన్ ఘనపూర్ గడ్డమీద ఎగిరేది గులాభి జెండానే అనిఅన్నారు.

# ఇల్లందకుంటలో మండల స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలు




**జమ్మికుంట, ఆగస్టు 25( మన వార్త ప్రతినిధి):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట యందు మండల స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ పాఠశాల మరియు మండలంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలలు పాల్గొని ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులను తీసుకొని పోటీలలో పాల్గొన్నారు. 40 మంది విద్యార్థులు మండల స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలలో పాల్గొన్నారు. మండల స్థాయి ప్రథమ స్థానంలో వి. రేణుక పదవ తరగతి కేజీబీవీ ఇల్లంతకుంట పాఠశాల, ద్వితీయ స్థానం లో భొంగోని చైతన్య పదవ తరగతి జెడ్పిహెచ్ఎస్ సిరిసేడు, తృతీయ స్థానం లో ఎం. రచన 9వ తరగతి జెడ్ పి హెచ్ ఎస్ ఇల్లందకుంట విద్యార్థులు జిల్లా స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి కే. రాములు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట ప్రధానోపాధ్యాయులు ఎం డి. తస్మిన్ నజ్మీమ్, ఆంగ్ల ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. సత్యం, ఆర్. వేణుగోపాల చారి, బీ. పద్మ, కిషన్ నాయక్, ఎం. ప్రసాద్, టి. ఉమాదేవి, జయపాల్ రెడ్డి, సమ్మిరెడ్డి రాధికారాన, సురేష్, శంకర్, ఐలయ్య, ఉమాదేవి, పరమేశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు - 25 ( మన వార్త ప్రతినిధి )**

**-కలెక్టర్ నందీవ్ కుమార్ ఎస్పీ మహేష్.బి, గితేసిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ...**

వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని ప్రేమ్ నగర్, బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే పలు శాఖల అధికారులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జనానికి కావలసిన నీటి సౌకర్యం, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య పనులు చేయించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డి.ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, నీటి పారుదల శాఖ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వావలంబన కోసం

## స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం

మొదటి పేజీ తరువాత...

ఈ ఉద్యమానికి యువత నాయకత్వం వహించాలని, సమాజంలోని ప్రతి ఒక్కరూ దీనిలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సర్దార్‌ధామ్ ఫేజ్-2 కన్యా ఛాత్రాలయ (బాలికల వసతి గృహం) శంకుస్థాపన కార్యక్రమంలో ఆదివారం వీడియో సందేశం ద్వారా ఆయన ఈ విషయాలను వెల్లడించారు. ప్రధాని మోదీ తన ప్రసంగంలో, ప్రతి దుకాణదారుడు తమ దుకాణం వద్ద 'మేము స్వదేశీ ఉత్పత్తులు మాత్రమే అమ్ముతాం' అనే బోర్డును ప్రదర్శించాలని సూచించారు. కుటుంబాలు కూడా భారతీయంగా తయారైన వస్తువులను కొనుగోలు చేయాలని కోరారు. సమాజ శ్రేయస్సు కోసం, మంచి ఉద్దేశంతో చేసే కృషి దైవబలంతో విజయవంతమవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, స్థానిక ఉత్పత్తిదారులు, కళాకారులు ప్రోత్సహించబడతారని ఆయన అన్నారు. మహిళా సాధికారత దేశ అభివృద్ధిలో కీలకమైన అంశమని ప్రధాని నొక్కిచెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న సర్దార్‌ధామ్ కన్యా ఛాత్రాలయం 3,000 మంది బాలికలకు వసతి కల్పిస్తుందని, ఇది వారికి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే అవకాశం ఇస్తుందని తెలిపారు. వడోదర, సూరత్, రాజ్‌కోట్, మెహసానా వంటి గుజరాత్ నగరాల్లో ఇలాంటి వసతి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన 'కన్యా శిక్షా రథ యాత్ర' వంటి కార్యక్రమాలు ఇప్పుడు 'బేటీ బచావో, బేటీ పఢావో' రూపంలో దేశవ్యాప్త ఉద్యమంగా విస్తరించాయని ఆయన గుర్తు చేశారు.

# ఓయూలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఘన స్వాగతం...

**-ఘనంగా స్వాగతం పలికిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి...**
**-మీ సమస్యలకు నేను వారధిగా ఉంటాను.రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్...**



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 25, మనవార్త**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓస్మానియా యూనివర్సిటీ పర్యటన అనంతరం, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని ఓయూ ఆర్ట్స్ కళాశాలకు ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి పూలదండ వేసి, శాలువాతో ఘనంగా స్వాగతం పలికారు. తరువాత విద్యార్థులతో మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈ విశ్వవిద్యాలయానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేళ్లలో ఏ ముఖ్యమంత్రి కూడా అడుగుపెట్టలేకపోయారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఓయూకు రావడం చారిత్రాత్మక ఘట్టం" అని అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ, "మాజీ సీఎం కేసీఆర్ పాలనలో విద్యార్థుల సమస్యలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి. కానీ డిసెంబర్ 9వ తేదీ లోపు విద్యార్థులు, యూనివర్సిటీ ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ సమగ్రంగా నా దృష్టికి తీసుకురావాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9వ తేదీన మళ్లీ ఓయూకు వచ్చి సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం గొప్ప విషయమని" మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి నాయకులను మీటింగ్‌కు ఆహ్వానిస్తూ, "మీ సమస్యలకు నేను వారధిగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, బొల్లి నాగరాజు, దరువు రమేష్, కుమార్, అరుణ్, చరణ్, రాజు, రమేష్, విద్యసాగర్, శ్రీనివాస్, శివ, విజయ్,నాగరాజు, కరుణాకర్, అజిత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి...



**-ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల దగ్గర ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం....**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు....**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమ వారం రోజు యాదగిరి గుట్ట మండలం బావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని , అవి ఏఏ దశలో ఉన్నాయో ఇప్పటి వరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరిగాయని , జరిగినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా..అని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కావాల్సిన సిమెంటు , ఇటుక , స్టీల్ కూడా తక్కువ ధరలకు ఇచ్చేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూడా ప్రభుత్వమే ఇస్తుందన్నారు. మేస్త్రీలు కూడా నిర్ణయించిన ధర ప్రకారం ఇల్లు కట్టాలని , ఇల్లు కట్టుకునే లబ్ధి దారులు మేస్త్రి లకు ఎక్కువ ధర డబ్బులు ఇవ్వకూడదన్నారు. ఇందిరమ్మ ఇంటి మంజూరీ కోసం , నిర్మాణంలో ఉన్న ఇండ్లకు అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యేటప్పుడు గానీ ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని , అట్టి వారిపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదని , అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం....



**-టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి.....**
**చేగుంట ఆగష్టు 25 (మన వార్త ప్రతినిధి)**
చేగుంట మండల కేంద్రంలో నేడు టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమలను చేయడం జరుగుతుందని యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి సుమారు 1000 మట్టి గణపతి విగ్రహాలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు, రసాయన పదార్థాలతో తయారు చేసిన గణపతి విగ్రహాలను పూజించి చెరువుల నిమజ్జనం చేస్తే నీరు కలుషితమై పశువులకు చేపలకు ప్రమాదకరంగా మారుతాయనీ ఆ నీటిని తాగితే మనుషులకు కూడా ప్రమాదమే అని అదేవిధంగా వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని అందుకే మట్టి గణపతి పూజించి వాతావరణ పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలనిహొఆయన కోరారు.

# 20 సంవత్సరాలనుండి కట్ట మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు



**-వెదురు బొంగులతో గణేష్ మండపం నిర్మాణం...**
**కొడిమ్యాల:ఆగస్టు 25 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
ప్రతీ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించే వినాయక చవితి పండగ సందడి మొదలైంది. ఈ వేడుకల్లో భాగంగా కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామం లో బొల్లెం చెరువు కట్ట మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలనుండి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గణేష్ మండపాన్ని కట్ట మైసమ్మ యూత్ సభ్యులు ప్రతి సంవత్సరం కేవలం వెదురు బొంగులతో మాత్రమే నిర్మిస్తున్నారు.కొడిమ్యాల మండల కేంద్రం లో మరోవైపు నిర్వాహకులు భారీ గణనాథులను ఆగమనం పేరుతో ఘనంగా మండపాలకు తీసుకొస్తున్నారు. వినాయక ఆగమన యాత్రలు భారీ ఉత్సాహంతో బ్యాండ్ బాజాతో ఆగమన యాత్ర వంటి కార్యక్రమాలు సైతం వైభవంగా జరుపుతున్నారు.వినాయక చవితి వచ్చిందంటే చాలు గణపతిని వివిధ రూపాల్లో తయారు చేసి కొలుస్తారు. వాడవాడలా వినాయక మండపాలను ఏర్పాటు చేసి అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహిస్తున్నారు. కొందరు వినూత్నరీతిలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తారు.

# తిమ్మంపేట ఉన్నత పాఠశాలలో బోరు వేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి



**-బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గోమాసు సావిత్రి...**
**ములుగు ఆగస్టు 25 మనవార్త**
ములుగు జిల్లా మంగపేట మండలంలో తిమ్మంపేట ఉన్నత పాఠశాలలో ప్రతి రోజు విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనం వంటల్లో మంచినీరు అందించే బోరు కుంగి చుట్టూ భూమి కుంగి మురికి నీళ్లు బయటకు పోకుండా బోరు లోనే ఇంకి మరల పొద్దున్నే అదే బోరు మంచినీటిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంటల్లో త్రాగడానికి అదే నీరు వాడుతున్నారు.అసలే వర్షాకాలం మలేరియా, డెంగ్యూ జ్వరాలు వచ్చే సీజన్ కావడంతో విద్యార్థులకు ప్రమాదకరంగా మారకుండా ముందు జాగ్రత్తగా మండల విద్యాశాఖ అధికారి,ఎంపిడిఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ కార్యదర్శి స్పందించి కుంగిన బోరు స్థలంలో కంకరతో నింపిడతో ఫ్లోరింగ్ చేసిన కుంగిన బోరు వల్ల విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్తగా దాని చుట్టూ పెన్సింగ్ వేపించాలని సదరు కాంట్రాక్టర్ నాణ్యమైన కంకర పోయక డబ్బులకు కక్కుర్తి పడి మట్టితో నింపడం వలన కుంగింది.బోరు వేసిన కాంట్రాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్టీ తరుపున మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గోమాసు సావిత్రి సంబంధిత అధికారులనుహొడిమాండ్ చేశారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి అని జీఎం కి మెమొరాండం ఇచ్చిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసి


**-మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు త్వరగా ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్..**
**బదాద్రికొత్తగూడెంజిల్లా ఆగస్టు 25(మన వారాత్త)**
కొత్తగూడెం ఏరియా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జీఎం షాలెం రాజు నీ కలిసి పలు కార్మిక సమస్యల పై మెమొరాండం ఇచ్చారు,ముఖ్యంగా మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు సుమారు 42మందికి మెడికల్ ఎగ్జామినేషన్ పూర్తి అయి 5 నెలలు గడుస్తున్న వారి వారసులకు ఇంకా నియామక ప్రక్రియను పూర్తి చెయ్యలేదు అని అన్నారు దాని వల్ల 42 కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు అదేవిధంగా వారు ఉద్యోగాల ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నారని వారికి వీలైనంత త్వరగా ఉద్యోగ నియామక పత్రాలను అందించాలని డిమాండ్ చేశారు మరియు చిన్న చిన్న కారణాలతో నియామక ప్రక్రియ పూర్తికాని అభ్యర్థులకు కూడా వారి నెలల తరబడి కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉన్నందున వారికి కూడా వీలైనంత త్వరగా న్యాయం చేసి నియామక పత్రాలు అందించాలని కోరుతూ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కు గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు మెమొరాండం అందించారు,సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూస్తాను అని జీఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శి గట్టయ్య,సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ,జీఎం కార్యాలయం పిట్ కార్యదర్శి సౌజన్య మరియు తాతిదారులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని గాలికి వదిలేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలి




**-లిలిఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ ....**
**-ఆగస్టు 25బీ హన్మకొండ జిల్లా పరకాల పట్టణం ....**
**(మన వార్త ప్రతినిధి రమేష్)**
హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో,కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అలాగే పెండింగ్లో ఉన్న 8000 కోట్ల పైచిలుకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్మెంట్ వెంటనే విడుదల చేయాలని విద్యార్థులకు కళాశాలలో మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులుపడుతున్నారని అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని పరకాల పట్టణంలో హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించి గ్రామాల నుండి వచ్చి చదువుకునే విద్యార్థులకు సరైన సమయానికి బస్సు ప్రయాణాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తున్న రాష్ట్ర వైఖరి మార్చుకొని విద్యార్థులను అన్ని విధాల ఆదుకొని వారి సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.లేదంటేరాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్,ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# హక్కుల కోసం ఓటీటీల పోటీ




కొవిడ్ టైంలో థియేటర్లు మూతపడి ప్రేక్షకులు ఇళ్లకు పరిమితమైన సమయంలో ఓటీటీ సంస్థలు విజృంభించాయి. ఫ్యాన్సీ రేట్లు ఇచ్చి సినిమాలను కొని నేరుగా రిలీజ్ చేశాయి. అంతే కాక థియేటర్లలో వచ్చిన సినిమాలను కూడా త్వరగా డిజిటల్ రిలీజ్ చేయడం ద్వారా ఆదరణ పెంచుకున్నాయి. రెండు మూడేళ్ల పాటు ఓటీటీలన్నీ సినిమాలకు మంచి మంచి రేట్లు ఇచ్చేవి. క్రేజున్న సినిమాల డిజిటల్ హక్కుల కోసం వాటి మధ్య పోటీ ఉండేది. ఓ మోస్తరు సినిమాలన్నింటికీ ఈజీగా డిజిటల్ హక్కులు అమ్ముడయ్యేవి. కానీ గత రెండేళ్లలో కథ మారిపోయింది. ఓటీటీలు రేట్లు తగ్గించేశాయి. కొనే సినిమాల సంఖ్యనూ తగ్గించుకున్నాయి. ఇప్పుడు నిర్మాతలు డిమాండ్ చేసే స్థితిలో లేరు. డిజిటల్ హక్కుల అమ్మకం కోసం వాళ్లే వెంటపడే పరిస్థితి ఉంది. కోరుకున్న రేట్లూ దక్కడం లేదు. ఇలాంటి టైంలో ఓ సినిమా మాత్రం ఓటీటీ సంస్థలే తమ వెంట పడేలా, ఫ్యాన్సీ రేట్లు ఆఫర్ చేసేలా చేస్తోంది. ఆ చిత్రమే.. మహావతార నరసింహ. కన్నడలో తెరకెక్కిన ఈ యానిమేటెడ్ మూవీ గత నెల రోజులుగా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ప్రభంజనం సాగిస్తోందో తెలిసిందే. పెద్దగా అంచనాల్లేకుండా విడుదలై కన్నడతో పాటు తెలుగు, హిందీలో సంచలన వసూళ్లతో దూసుకెళ్తోంది. ఆ సినిమా కలెక్షన్లు రూ. 300 కోట్లకు చేరువగా ఉన్నాయి.విడుదలై నాలుగు వారాలు దాటినా ఆ సినిమా జోరు తగ్గడం లేదు. ఈ వీకెండ్లో కూడా మంచి వసూళ్లు రాబట్టింది. ఐతే ఈ చిత్రానికి విడుదలకు ముందు డిజిటల్ హక్కుల అమ్మకం జరగలేదు. నిర్మాతలే అమ్మలేదా.. ఓటీటీల నుంచి ఆఫర్లు లేవా అన్నది తెలియదు. డిజిటల్ హక్కులు అమ్మకుండానే సినిమాను థియేటర్లలోకి తీసుకొచ్చారు. ఇప్పుడేమో సినిమా ఇరగాడేసింది. థియేటర్లలో ఈ సినిమాను చూసేవాళ్లు బాగానే చూస్తున్నారు. ఓటీటీలోకి వస్తే చూద్దామని ఎదురు చూస్తున్న వాళ్లూ పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఫ్యామిలీస్, పిల్లలకు నచ్చే సినిమా కావడంతో ఓటీటీలోకి వచ్చాక మంచి డిమాండ్ ఉంటుందనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో ఈ సినిమా హక్కుల కోసం భారీ డిమాండ్ నెలకొంది. ఓటీటీలు ఫ్యాన్సీ రేట్లు ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం. భారీ చిత్రాలతో సమానంగా మహావతార నరసింహ డిజిటల్ రైట్స్ అమ్ముడయ్యే అవకాశముంది.

# ప్రభాస్ నిర్మాతల పోటాపోటీ

ఇండియాలో బిగ్గెస్ట్ స్టార్‌గా అవతరించినప్పటికీ.. యువ కథానాయకులతో పోటాపోటీగా వేగంగా సినిమాలు చేస్తున్నాడు ప్రభాస్. బాహుబలి తర్వాత కొంచెం నెమ్మదిగా అడుగులు వేసినప్పటికీ.. గత కొన్నేళ్లలో బాగా వేగం పెంచాడు. 2023 చివర్లో సలార్ మూవీతో పలకరించిన ప్రభాస్..ఇంకో ఏడు నెలలకే కల్కి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కొంచెం ప్లానింగ్ సరిగ్గా ఉంటే ఈపాటికి రాజాసాబ్ కూడా రిలీజైపోయేది. ఆ చిత్రం వచ్చే సంక్రాంతికి వచ్చేలా కనిపిస్తోంది. రాజాసాబ్‌కు సంబంధించి కొంత చిత్రీకరణ మిగిలి ఉంది. ఈ సినిమాలో నటిస్తూనే సమాంతరంగా హను రాఘవపూడి సినిమాలోనూ నటిస్తున్నాడు ప్రభాస్. ఫౌజీ అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఆ సినిమా కూడా సగం దాకా చిత్రీకరణ పూర్తి చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ కోసం ఇంకో మూడు సినిమాల మేకర్స్ ఎదురు చూస్తున్నారు. ఐతే వాటిలో సలార్-2 మొదలు కావడానికి టైం పట్టేలా ఉంది. ఈ చిత్రాన్ని రూపొందించాల్సిన ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌తో డ్రాగన్ తీస్తున్నాడు. కాబట్టి ఇంకో ఏడాది వరకు ఆ సినిమా ఊసేమీ ఉ ఒడదు. ఐతే ప్రభాస్ చేయాల్సిన మిగతా రెండు చిత్రాల మేకర్స్ తన కోసం గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు. సందీప్ రెడ్డి వంగ స్పిరిట్ మూవీని సెప్టెంబరు చివర్లో మొదలుపెడతానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ప్రకటించాడు. ఐతే కల్కి-2 మేకర్స్ కూడా వీలైనంత త్వరగా సినిమాను మొదలుపెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ సినిమాకు స్క్రిప్టు, ప్రి ప్రొడక్షన్ దాదాపుగా పూర్తయింది. ప్రభాస్ ఎప్పుడంటే అప్పుడు ఆ చిత్రాన్ని సెట్స్ మీదికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారు. ఇది భారీగా విజువల్ ఎఫెక్ట్స్‌తో ముడిపడ్డ సినిమా. ప్రభాస్ సహకరిస్తూ అప్పుడప్పుడు కొన్ని కాల్ షీట్స్ ఇస్తే వాటిని సరిగ్గా వాడుకుని సినిమాను వేగంగా పూర్తి చేయొచ్చని భావిస్తున్నారు. వేరే సినిమాలు పూర్తయ్యే వరకు ఎదురు చూడాలని అశ్వినీదత్, నాగ్ అశ్విన్ భావించట్లేదు. ఇక సందీప్ రెడ్డి మాత్రం బల్క్ డేట్స్ అడుగుతున్నాడు.



# పెద్ది సినిమాను తిరస్కరించిన నటి



ప్రస్తుతం ఇండియాలోనే టాప్ స్టార్లలో ఒకడు రామ్ చరణ్. ఆర్ఆర్ఆర్ సినిమాతో అతను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించాడు. అలాంటి హీరో సినిమాలో కీలక పాత్ర చేయమంటే ఏ నటి అయినా సంతోషంగా ఒప్పుకుంటుంది. కానీ మలయాళ నటి స్వశిక మాత్రం చరణ్ కొత్త చిత్రం పెద్ది కోసం అడిగితే నో చెప్పేసిందట. ఆ చిత్ర బృందం నుంచి తనను మళ్లీ మళ్లీ అడిగినా ఆ సినిమా చేయను అనేసిందట. ఇంత క్రేజీ ప్రాజెక్టులో నటించడానికి ఆమెకు వచ్చిన అభ్యంతరం ఏంటి అనిపించడం సహజం. ఐతే ఇందులో ఆమెకు ఆఫర్ చేసింది చరణ్ తల్లి పాత్ర అట.స్వశిక వయసు ప్రస్తుతం 33 ఏళ్లే. రామ్ చరణ్‌కేమో 40 ఏళ్లు వచ్చేశాయి. స్వశిక తమిళ, మలయాళ భాషల్లో కొన్ని మిడిలేజ్డ్ పాత్రలు చేసిన మాట వాస్తవం. ఆమె ఎక్కువగా క్యారెక్టర్ రోల్సే చేస్తోంది. అంత మాత్రాన చరణ్ కంటే ఏడేళ్లు తక్కువ వయసున్న అమ్మాయిని తనకు తల్లిగా నటించమని అంటే ఫీలవ్వకుండా ఉంటుందా? తాను ఇప్పుడే ఆ తరహా పాత్రలు చేయాలనుకోవడం లేదని.. అందుకే ఆ సినిమాకు ఎన్నిసార్లు అడిగినా ఓకే చెప్పలేదని స్వశిక వెల్లడించింది. స్వశిక 2009 నుంచి సినిమాల్లో నటిస్తోంది. తమిళంలో వాగై అనే చిత్రంతో ఆమె కథానాయికగా పరిచయం అయింది. తర్వాత తమిళం, మలయాళంలో పలు చిత్రాల్లో నటించింది. తెలుగులోనూ ఎటు చూసినా నువ్వే అనే చిన్న సినిమాలో నటించింది స్వశిక. ఐతే ఈ మధ్య తమిళం, మలయాళంలో ఆమె చేసిన కొన్ని క్యారెక్టర్ రోల్స్ బాగా క్లిక్ అయ్యాయి. ముఖ్యంగా సూరి హీరోగా చేసిన మామన్ చిత్రంలో ఆమె చేసిన అక్క పాత్రకు చాలా పేరొచ్చింది. అదే సమయంలో ఆమె తెలుగులోకి తమ్ముడు చిత్రంతో రీ ఎంట్రీ ఇచ్చింది. ఇందులో అడవిలో ట్రక్కు నడిపే వెరైటీ పాత్రలో నటించింది స్వశిక. కానీ ఆ చిత్రం డిజాస్టర్ కావడంతో ఆమెకు తెలుగులో బ్రేక్ రాలేదు. చరణ్ సినిమాలో తల్లి పాత్ర చేస్తే మంచి పేరే వచ్చేదేమో కానీ.. అది తన వయసుకు తగ్గ పాత్ర కాకపోవడంతో నో చెప్పింది. ప్రస్తుతం తమిళంలో ఆమె సూర్య హీరోగా నటిస్తున్న కరుప్పు చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తోంది. తమిళం, మలయాళంలో ఆమె చేతిలో చాలా సినిమాలే ఉన్నాయి.

# కేరళ క్రికెట్ లీగ్‌లో సంజూ శాంసన్ విధ్వంసం



టీమిండియాలో తన స్థానంపై నెలకొన్న అనిశ్చితికి, వస్తున్న విమర్శలకు భారత వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తన బ్యాట్‌తోనే గట్టి సమాధానం ఇచ్చాడు. ఆసియా కప్ సమీపిస్తున్న వేళ, కేరళ క్రికెట్ లీగ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగి కేవలం 42 బంతుల్లోనే విధ్వంసక సెంచరీతో చెలరేగిపోయాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో సెలక్టర్ల దృష్టిని మరోసారి తనవైపు తిప్పుకున్నాడు.ఆదివారం ఏరీస్ కొల్లం సెయిలర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కొచ్చి బ్లూ టైగర్స్ తరఫున బరిలోకి దిగిన సంజూ, ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తన ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, 5 భారీ సిక్సర్లతో పరుగుల సునామీ సృష్టించి సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 51 బంతుల్లో 121 రన్స్ బాదాడు. ఈ అద్భుత ప్రదర్శనతో తన జట్టుకు అండగా నిలిచాడు.ఆసియా కప్‌కు వైస్-కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తిరిగి జట్టులోకి రానుండటంతో సంజూ ఓపెనింగ్ స్థానం ప్రశ్నార్థకంగా మారింది. గిల్‌తో పాటు అభిషేక్ శర్మను ఓపెనర్లుగా ఆడించే అవకాశాలు ఉన్నాయని, ఈ క్రమంలో సంజూను మిడిలార్డర్‌కు పరిమితం చేయొచ్చని లేదా పూర్తిగా పక్కన పెట్టవచ్చని వార్తలు వస్తున్నాయి. ఇలాంటి కీలక సమయంలో ఓపెనర్‌గా వచ్చి శతకం బాదడం ప్రాధాన్యతను సంతరించుకుంది.ఇటీవలే టీమిండియాలో మిడిలార్డర్ స్థానాన్ని పదిలం చేసుకునే ఉద్దేశంతో, కేరళ లీగ్‌లోని గత మ్యాచ్‌లో సంజూ ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. కానీ, ఆ మ్యాచ్‌లో 22 బంతులు ఎదుర్కొని కేవలం 13 పరుగులు మాత్రమే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ వైఫల్యం తర్వాత తిరిగి ఓపెనర్‌గా వచ్చి అద్భుత సెంచరీతో సత్తా చాటడం గమనార్హం.కాగా, సెప్టెంబర్ 10న యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టీమిండియా తన ఆసియా కప్ ప్రస్థానాన్ని ప్రారంభించనుంది. సెప్టెంబర్ 14న దాయాది పాకిస్థాన్‌తో కీలక మ్యాచ్ ఆడనుంది.

## దక్షిణాఫ్రికాతో మూడో వన్డేలో ఆస్ట్రేలియా ఊచకోత..

సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడో వన్డేలో ఆస్ట్రేలియా అదరగొట్టింది. వన్డే మ్యాచ్‌లో టీ20 తరహాలో విధ్వంసం సృష్టించింది. వింటేజ్ ఆసీస్ అంటే ఏంటో గుర్తుకు తెచ్చింది. మూడు వన్డేల సిరీస్‌ను ఇప్పటికే కోల్పోయిన ఆసీస్.. మూడో వన్డేలో మాత్రం ప్రొటీస్‌కు చుక్కలు చూపించింది. ఏకంగా టాప్-3 బ్యాటర్లంతా సెంచరీలతో చెలరేగడంతో దక్షిణాఫ్రికా బౌలర్లకు పట్టపగలే చుక్కలు కనిపించాయి. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో ఆస్ట్రేలియా 431/2 పరుగులు స్కోరు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్.. ఫస్ట్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఇప్పటికే సిరీస్‌లో 2-0తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచిన ప్రొటీస్.. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి.. క్లీన్ స్వీప్ చేయాలని భావించింది. కానీ అలా వదిలేస్తే అది ఆసీస్ ఎందుకు అవుతుంది. ఈ సిరీస్‌లో పెద్దగా రాణించలేకపోయిన ట్రావిస్ హెడ్.. ఈ మ్యాచ్‌లో పెను విధ్వంసం సృష్టించాడు. హెడ్ ఔట్ అయ్యాక క్రీజులోకి వచ్చిన కామెరూన్ గ్రీన్.. విధ్వంసాన్ని మరో లెవెల్‌కు తీసుకెళ్లాడు. బౌలర్ ఎవరన్నది చూడకుండా ఎదురుదాడికి దిగాడు. దీంతో 47 బంతుల్లోనే మూడంకెల మార్కును చేరుకున్నాడు. ఫలితంగా వన్డేల్లో ఆస్ట్రేలియా తరఫున రెండో ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టాడు. మొత్తంగా 55 బంతుల్లో 118 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. అలెక్స్ కేరీ కూడా 37 బంతుల్లో 50 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో నిర్ణీత ఓవర్లలో ఆస్ట్రేలియా 2 వికెట్ల నష్టానికి 431 పరుగులు చేసింది.






Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882**,Email:Mana vaartha tg. Daily@gmail.com

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి...



**-నిరుపేదలకు నీడ కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం...**
**-సంబంధిత అధికారులను ఆదేశించిన ప్రభుత్వ విప్...**
**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని , ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం రోజు మినీ మీటింగ్ హాల్లోఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల పురోగతి పై యంపిడిఓ , మున్సిపల్ కమిషనర్లు , యంపిఓ లు , హౌసింగ్ సిబ్బంది లతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని మండలాల వారీగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య జిల్లా కలెక్టర్ హనుమంత రావు సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విప్ ఆలేరు శాసన సభ్యులు మాట్లడుతూ జిల్లాలో ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబదించిన పురోగతి పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 9398 ఇండ్లు మంజూరు కాగా , 7719 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మార్కౌట్ చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లబ్దిదారులకు నీడ కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే విధంగా లబ్దిదారులును ప్రోత్సహించాల్సిన అవసర ముందని అన్నారు. ఇప్పటి వరకు మంజూరు అయిన ఇళ్లన్ని 100 శాతం పనులు ప్రారంభం కావాలని తెలిపారు. చాలా మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులు పూర్తి చేసుకోవడానికి ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణపు పనుల బట్టి వారి ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , జెడ్పి సీఈవో శోభారాణి , ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , హౌసింగ్ పీడీ విజయసింగ్ , ఏ ఈ శ్రీరాములు , ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వాజేడు ప్రభుత్వ ఐటిఐలో ఏటీసీ అడ్మిషన్లు ప్రారంభం

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు ఆగస్టు 25 మనవార్త**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రభుత్వ ఐటిఐలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు ఏటీసీ కోర్సులో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.ప్రభుత్వ ఏటిసి సెంటర్లకు ప్రత్యేక అధికారిగా నియమితులైన జిల్లా ప్రత్యేక అధికారి ఎం. రాజేంద్రప్రసాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్,వరంగల్ జోన్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఏటీసీ కోర్సులో అడ్మిషన్ల సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని విద్యార్థులకు తెలియజేయునది ఏమనగా ప్రభుత్వ ఐటిఐ వాజేడు కళాశాలలో మిగిలి ఉన్న అడ్వాన్స్ కోర్సుల సీట్ల ప్రవేశాలకు ధరఖాస్తుకోరడమైనది.10 వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చుఅని, ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికేట్ లను స్కాన్ చేసి ఆన్ లైన్ ఐటిఐ తెలంగాణ గౌట్ ఇన్ లో అప్లోడ్ చేయాలని, దరఖాస్తులను సమర్పించాలన్నారు. వాజేడు ప్రభుత్వ ఐటిఐ లో ఏటీసీ లో 87 సీట్లు ఖాళీగా ఉన్నాయని,చివరి తేదీ 28 ఆగస్టు 2025 అని, ఇందులో అడ్మిషన్ కు ఎలాంటి ఫీజు ఉండదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు ఆర్డీఓ వెంకటేష్, ఏటూరు నాగారం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ టి.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,వాజేడు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ పి. శేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్: 08 ద్విచక్రవాహనాలు స్వాధీనం




**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 25 ( మన వార్త ప్రతినిధి)** చాకచక్యంగా వ్యవహరించి దొంగను పట్టుకోవడంలో కృషి చేసిన టాస్కోర్స్ ఇన్స్పెక్టర్, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.నిందుతుని వివరాలు.అంబటి రాంబాబు, తండ్రి: కృష్ణ, వయస్సు: 41 సం లు, గ్రా:వూలపల్లి, మం: బిక్కవోలు, జిల్లా: ఈస్ట్ గోదావరి,ఆంధ్రప్రదేశ్.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్, ఈస్ట్ గోదావరి జిల్లా బిక్కవోలు మండలం వులుపల్లి గ్రామానికి చెందిన అంబటి రాంబాబు అనే వ్యక్తి తెలుగు రాష్ట్రల్లో ఆన్లైన్ గేమ్స్/స్టాక్ మార్కెట్ డబ్బులు పెట్టి పెద్దమొత్తంలో డబ్బులు పోగొట్టుకోగా ఎలాగైనా సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని కాకినాడ లో 2019 సంవత్సరంలో ఒక ఇంటిలో దొంగతనికి పాల్పడగా అడ్డుగా వచ్చిన ఇద్దరు వ్యక్తులను హత్య చేయగా అట్టి హత్య కేసులో రిమాండ్ కాకా,అనంతరం హైదరాబాద్ పట్టనికి మకాం మార్చి ద్విచక్ర వాహనాలకు పాల్పడగా గుంటూరు జిల్లా కి చెందిన మంద్రు నారాయణ అనే వ్యక్తి యూనిమని లో చేస్తున్న ఉద్యోగ నిమిత్తం 01-06-2025 రోజున సిరిసిల్లకి వచ్చి వెళ్లే దారిలో వెంట్రవుపల్లి గ్రామంలో టిఫిన్ చేయడానికి అగగా టిఫిన్ సెంటర్ ముందు వాహనం నిలిపి వెళ్లి టిఫిన్ చేసి వచ్చే సరికి వాహన లేనందున బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో నారాయణ పిర్యాదు చేయగా బోయినపల్లి ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా జిల్లా టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్,టాస్కోర్స్ సిబ్బంది,బోయినపల్లి పోలీస్ సిబ్బందితో టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయగా సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో అదుపులోకి తీసుకొని విచారించగా నాలుగు సంవత్సరాలు 22 ద్విచక్ర వాహనాలు దొంగలించనని,నాపై హత్య కేసు,చీటింగ్ కేసులు ఉన్నాయని ఒప్పుకోగా జిల్లా టాస్కోర్స్ పోలీసులు 08 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.మిగతా వాహనాలు కూడా త్వతలో రికవరీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఎస్పీ వెంట టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్,ఎస్.ఐ లు రమాకాంత్, శ్రీకాంత్,సిబ్బంది తిరుపతి, రాజేష్, శ్రీనివాస్, ఉమపతి, శ్రీనివాస్,మహిపాల్,శివ ఉన్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ చేసిన చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ :భీమ్ భరత్

**మొయినాబాద్ ఆగష్టు 25:(మన వార్త ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు , రేషన్ కార్డులు , సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ రెడ్డిపల్లి గ్రామంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దయానంద్ గౌడ్ ఆహ్వానం మేరకు మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మానయ్య , వైస్ ప్రెసిడెంట్ మర్రి రవీందర్ రెడ్డి,తోల్కట్ట సత్య నారాయణ, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాలకృష్ణారెడ్డి, జైపాల్ రెడ్డి సీనియర్ నాయకులు గన్నెపాగ నర్సింగ్ రావు , బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి షాద్నగర్ అసెంబ్లీ ఇన్చార్జి దయానంద్ గౌడ్, కాంతి రెడ్డి, ఎర్ర యాదయ్య, వడ్డే ఆంజనేయులు, కుండే ఆంజనేయులు ,రాఘవరెడ్డి అశోక్ , శ్రీపాల్ రెడ్డి, వెంకటేష్, మాజీ సర్పంచ్ వినీత కరుణాకర్, హరేంద్ర గౌడ్ కుండే నారాయణ మాజీ ఎంపీటీసీ మోర శ్రీనివాస్, సిద్ధార్థ్ మండల నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం



**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 29 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.....**

**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 25 ( మన వార్త ప్రతినిధి )** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్. తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 29 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం మట్టి గణపతులనే పూజిద్దాం



**-కెమికల్స్ తో తయారు చేసిన ప్లాస్టరాఫ్ ప్యారిస్ తో చేసిన గణపతులు వద్దు. మట్టి గణపతులే ముద్దు...**
**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.....**

**వేములవాడ ఆగష్టు 25 ( మన వార్త ప్రతినిధి)** పర్యావరణ పరిరక్షణలో భాగంగా దాతల భక్తితో అందించిన సహకారంతో గంగమట్టి గణేశ ప్రతిమలు కొనుగోలు చేసి వేములవాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల వారికి సోమవారం సాయంత్రం మరియు మంగళవారం ఉదయం మరియు సాయంత్రం వేళల్లో దేవాలయం వెనక భాగాన గల అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు జాతరా గ్రౌండ్ ఏరియాలో స్టాల్ ఏర్పాటు చేసి భక్తులకు గంగ మట్టితో తయారు చేసిన విఘ్నేశ్వరుని ప్రతిమలు ఉచితంగా అందించ నున్నట్లు, గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు అని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొండ ప్రసాద్, పసుల శ్రీధర్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కెమికల్ వ్యవసాయం కాదు ప్రకృతి వ్యవసాయం చేయాలి...




**-మహిళ రైతు ఉత్పత్తి 8వ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్....**
**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని రైతు వేదికలో పీస్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రోజు ఏర్పాటు చేసిన అజీవ మహిళ రైతు ఉత్పత్తి దారుల కంపినీ లిమిటెడ్ యొక్క 8వ సర్వ సభ్య సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రైతులంతా కెమికల్ వ్యవసాయం కాకుండా ప్రకృతి వ్యవసాయం చేయలని కోరారు. సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేయాలని , తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట పండిచాలని కోరుతూ మహిళలు అన్ని రంగాల తో పాటు వ్యవసాయ రంగంలో కూడా రాణించాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య రైతులను కోరారు.

## రక్తదానం చేసిన బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్



**వేములవాడ అర్బన్ 25(మన వార్త)**

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన పసుల సుగుణ అనే వృద్ధురాలకు బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ రక్త దానం చేసాడు. కరీంనగర్ చెల్మెడ ఆనందరావు హాస్పిటల్ లో గుండె సంబంధిత వ్యాధికి చికిత్స పొందుతున్న పసుల సుగుణకు అత్యవసరంగా రక్తం అవసరం ఉందనే సమాచారాన్ని తెలుసుకున్న జింక శ్రీధర్ తక్షణమే స్పందించి రక్త దానం చేసాడు.రక్తదానం చేసినందుకు పసుల సుగుణ వారి కుటుంబ సభ్యులు జింక శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జింక శ్రీధర్ మాట్లాడుతూ,గతంలో చాలా మందికి రక్తదానం చేశానని, సోమవారం పసుల సుగుణ అనే వృద్ధురాలికి రక్తం అవసరం ఉందని తెలియగానే తన వంతు బాధ్యతగా భావించి రక్తదానం చేశానన్నారు. అవసరం ఉన్న వారికి రక్తదానం చేయడానికి యువత ముందుకుహారావాలని కోరారు.

## సైబర్ మోసాలపై హంసిని, ధార్మిక స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించిన సైబర్ వారియర్స్



**వేములవాడ ఆగస్టు 25 (మన వార్త ప్రతినిధి)**

వేములవాడ పట్టణంలోని హంసిణి డిజి స్కూల్, ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్లో సోమవారం సైబర్ క్రైమ్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ వారియర్స్ విద్యార్థులకు సైబర్ మోసాలు ఎన్ని రకాలుగా జరుగుతాయో, వాటి నుండి ఎలా రక్షించుకోవాలో వివరించారు.ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ సీఐ. వీర ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు అందరూ సైబర్ దాడుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా చదువుకున్నవారే ఎక్కువగా మోసపోతున్నారు. తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్‌కు వెంటనే స్పందించకుండా కొంత సమయం ఆలోచించి స్పందించాలి" అని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. సైబర్ వారియర్ జి. రాజశేఖర్ 30 రకాల సైబర్ మోసాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఫోటోలు, వీడియోల సహాయంతో పిల్లలకు అర్థమయ్యేలా వివరించారు. "సైబర్ మోసాలు కేవలం పిల్లలకు మాత్రమే కాదు, చదువుకున్న పెద్దవారూ బాధితులే. అందరూ ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి" అని ఆయన చెప్పారు.స్కూల్ కరస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ%% ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, పెద్దలు అప్రమత్తంగా మెలిగి ఆర్థిక, వ్యక్తిగత నష్టాల నుండి తప్పించుకోవచ్చు. పిల్లలు మొబైల్, ఇంటర్నెట్‌ను దుర్వినియోగం చేయకుండా ఉంటారు" అని పేర్కొన్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ నరాల సంతోష్ ఆధ్వర్యంలో సీఐ వీర ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో సమస్యలపై పోరాడుతాం...



**–జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు....**

**పెబ్బేరు.ఆగస్టు 25 (మనవార్త ప్రతినిధి)** జనసేన పార్టీని వనపర్తి నియోజకవర్గంలో గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి జన సైనికులు, నాయకులు సిద్ధం కావాలని జనసేన పార్టీ నియోజవర్గ స్థాయి సమావేశంలో వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తి జిల్లాకేంద్రంలోని ప్రైవేట్ హాల్లో నియోజకవర్గ స్థాయి మండలాధ్యక్షులతో జనసేన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంను వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు నిర్వహించారు. ఈ సందర్భంగా ముకుంద నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో మండల నాయకులు అందరూ గ్రామ స్థాయిలో పార్టీ శ్రేణులను ముందువుంచి స్థానిక సమస్యలపై గళం ఎత్తాలని, గ్రామాల్లోని ప్రజల దృష్టిలో జనసేన బలంగా నిలిచే ప్రయత్నం ఇకనుంచి మరింత శ్రమపడి నియోజకవర్గ మండల నాయకులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఒక ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా ప్రణాళిక సిద్ధంగా ఉందని జన సైనికుల ఓటు బ్యాంకు స్థానిక ఎన్నికల్లో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు, వనపర్తి మండల అధ్యక్షుడు మచ్చ ఉత్తేజ్, పట్టణ అధ్యక్షులు సురేష్ యాదవ్, పెద్దమందడి అధ్యక్షులు మద్దిలేటి, రేవల్లి మండల అధ్యక్షుడు కె. విజయ్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ప్రణవ్ నివాసానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు...



**జమ్మికుంట/హుజూరాబాద్, ఆగస్టు 25( మన వార్త ప్రతినిధి):**

స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజా జనహిత రెండవ విడత పాదయాత్ర కార్యకర్తల్లో మంచి జోష్ నింపింది. చొప్పదండి నియోజకవర్గంలో పాదయాత్ర ముగించుకొని వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గానికి వెళ్ళే క్రమంలో హుజూరాబాద్ మండలం సింగాపూర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఏఐసిసి తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఇతర ముఖ్య నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు.సింగపూర్ పంచాయతీ కార్యాలయం నుండి ప్రణవ్ నివాసానికి ర్యాలీగా వెళ్లారు.అనంతరం ఆయన నివాసంలో అల్పాహారం తీసుకొని,కార్యకర్తలకు అభివాదం చేశారు.అగ్ర నాయకుల పర్యటనతో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో మంచి జోష్ నింపింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు వచ్చేలా కృషి చేయాలని,కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాళ్లు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ,ఎస్సీ,మైనారిటి,యువజన,ఎన్ఎస్యూఐ,సేవాదళ్,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లాప్రోస్కోపీ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి...



**–హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 25 / మన వార్త జిల్లా ప్రతినిది**

. ఉమ్మడి నల్గొండ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆధునిక లాప్రోస్కోపీ యూనిట్‌ను , కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజు ఏర్పాటు చేసిన పద్మ విభూషణ్ డా. నాగేశ్వర్ రెడ్డి , డా. జివి రావులతో కలిసి రోడ్లు భవనాలు , సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. నల్గొండ జిల్లా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే సంకల్పంతో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.లాప్రోస్కోపీ సర్జరీలు అత్యాధునిక సాంకేతికతతో , తక్కువ సమయంలో రోగులు కోలు కోవడానికి ఉపయోగ పడతాయన్నారు. ఇలాంటి సదుపాయాలు గ్రామీణ , అర్బన్ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రావడం ఒక గొప్ప ముందడుగు అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం నా వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సదుపాయాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తానన్నారు. వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న డా. నాగేశ్వర్ రెడ్డి , డా. జివి రావులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషం కలిగించిందన్నారు. నల్గొండ పరిసర ప్రాంత ప్రజలు ఈ యూనిట్ ద్వారా లబ్ధిపొందాలని , ఆరోగ్యంగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి లాప్రోస్కోపీ వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ వెల్నెస్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ...

**–ఎంత మంది సిబ్బంది విధులకు హాజరవుతున్నారని ఆరా..**

**–వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలి..**

**–వైద్యులకు సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్ట్ / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** వైద్యులు , సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమ వారం రోజు ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామంలో హెల్త్ వెల్నెస్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. వెల్నెస్ సెంటర్ లోరోజు ఎంత మంది సిబ్బంది విధులకు హాజరవుతున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోజు ఓపి ఎంత మంది పేషెంట్లు వస్తున్నారని ఆరా తీశారు. గత నెలలో ఎన్ని ఈ డి డి లు వచ్చాయ , ఎన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగాయ , ఎన్ని ప్రసవాలు ప్రైవేట్ ఆసుపత్రిలో జరిగాయని సంబంధిత అధికారులు అడగగా అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రైవేట్ హాస్పిటల్లో ప్రసవాలు అయిన వారు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళడానికి గల కారణాలు ఏంటి అని ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కలిగేలా సేవలందించాలన్నారు. ప్రసవం కోసం ఏమి అయినా క్రిటికల్ డెలివరీ కేసులు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి పంపాలని , ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదు పాయాలు ఉన్నాయని , వాళ్ళ కుటుంబ సభ్యులకు అర్థం అయ్యేలా ధైర్యం చెప్పి ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలు జరిగేలా వైద్యులు , సిబ్బంది చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున గ్రామ గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విష జ్వరాలై న టైఫాయిడ్ , మలేరియా , డెంగ్యూ , చికెన్ గున్యా వంటి జ్వరాలు వస్తే వెంటనే జిల్లా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు , సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..



**జమ్మికుంట, ఆగస్టు 25( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ అధ్యక్షతన సోమవారం ముందస్తు వినాయక చవితి పండుగ సంబరాలు జరుపుకున్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు పర్యావరణ హితమైన మట్టి వినాయకులను తయారు చేసి పువ్వులు పత్రాలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సీసం, క్రోమియం, పాదరసం వంటి మూలకాలు భూమిలో చేరడం వల్ల మానవుడు తీసుకొనే ఆహారం తో మనిషిలోకి విష రసాయనాలు చేరుతున్నాయన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసే విగ్రహాలు నీటిలో కరగడానికి సంవత్సరాలు పడుతుందని అన్నారు. మట్టి తో తయారు చేసే విగ్రహాలు నీటిలో త్వరగా కరుగుతాయన్నారు.మట్టి గణపతులను వినియోగించే విధంగా విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, అకాడమిక్‌కో – ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎంబాడి రవి. లోఖండే రవీందర్ , అధ్యాపకులు శ్యామల, కె మాధవి, వి.కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,మమత,పీ.సుష్మ, పీ.రవిప్రకాశ్,శ్రీనివాస్, రమేష్, ప్రశాంత్, సాయి, వాలంటర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్ ఆగస్టు 25 (మన వార్తా ప్రతినిధి)** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం పరిశీలించారు. త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బిల్లుల చెల్లింపులో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చూడాలన్నారు. గ్రామానికి 28 ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరయ్యాయి. మిగతా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను చేపట్టేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.

## ఆధునిక వ్యవసాయ మార్కెట్ ఖాళీ స్థలని మేకల మండీ కి కేటాయించాలి



**–సర్దానగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి..**

**మొయినాబాద్ ఆగష్టు 25:(మన వార్త ప్రతినిధి )** మొయినాబాద్ మండలం లోని పోలీస్ స్టేషన్ పక్కన ఉన్నటువట్టి ఆధునిక వ్యవసాయ మార్కెట్ గోదాము స్థలని మేకల మండీ కి కేటాయించాలి అని సర్దానగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు 5 ఎకరాల స్థలని జేసీబీ తో చదును చేసి శుభ్రం చేసారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగయ్య, డైరెక్టర్లు బొక్క బాలకృష్ణారెడ్డి, కొత్త జైపాల్ రెడ్డి, పార్టీ శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీరాంరెడ్డి, కావాలి రమేష్, సెక్రటరీ శ్రీనివాస్ షరీఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కౌకూర్ పై ప్రత్యేక శ్రద్ధ మైనంపల్లి హనుమంతరావు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 25 మన వార్త :** అల్వాల్ సర్కిల్ 133 డివిజన్ కౌకూర్‌లోని జనప్రియ ఆర్కేడియా మరియు విల్లా ఆర్చిడ్స్ కాలనీలలో వర్షాకాలంలో కలిగే ముంపు సమస్యపై మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు ప్రత్యేక శ్రద్ధ చూపారు.హనుమంత్ రావు స్వయంగా జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌తో ఫోన్‌లో మాట్లాడి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. శాశ్వత పరిష్కారంగా బాక్స్ డ్రెయిన్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జనప్రియ కమిటీ సభ్యులు కూడా కాలనీలోని మంజీరా వాటర్ సమస్యను హనుమంత్ రావుకు వివరించారు. ఆయన వెంటనే అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో 133 డివిజన్ కార్పొరేటర్ జితేందర్ నాథ్, మైనంపల్లి ట్రస్ట్ చైర్మన్ బాదం మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రావు, భువన్ జా, మోహంతీ, రాజీవ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## చందంపేట కు చెందిన వేదశ్రీకి డాక్టరేట్




**చిన్న శంకరంపేట ఆగష్టు 25 (మన వార్తా ప్రతినిధి)చిన్న శంకరంపేట**

మండలంలోని చందంపేట గ్రామానికి చెందిన గ్రామ పురోహితులు దోర్బల కాశీనాథ్ శర్మ కూతురు వేదశ్రీకి డాక్టరేట్ రావడంతో చందంపేట ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా శాలువలతో సన్మానించి అభినందించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ వేదశ్రీకి హిందీ సాహిత్యంలో ఆవురు మంగళేష్ డబ్రాలకే కావ్యక సామాజిక ద్యన్ అనే హిందీ కవిత్వానికి గాను గత వారం రోజుల క్రితం ఉస్మానియా యూనివర్సిటీ స్నాతక ఉత్సవంలో రాష్ట్ర గవర్నర్ బిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకోవడం అభినందనీయమని అన్నారు గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీలత స్వామి రాజ్ మాజీ ఎంపీటీసీ శివకుమార్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన వేదశ్రీ కి డాక్టరేట్ రావడం గ్రామానికి ఎంతో గర్వకారణమని వేదశ్రీ తన తల్లిదండ్రుల ఆశీర్వాదాలతో గ్రామ ప్రజలు గర్వపడేలా మరెన్నో మంచి కవితలు రాసి మరి ఎన్నో అవార్డులు అందుకోవాలని తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు గ్రామానికి మంచి గుర్తింపు తేవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు విద్యార్థులు తోపాటు లైన్స్ క్లబ్ చైర్మన్ నాగరాజు పాల్గొన్నారు.

## బి.పి మండల్ స్ఫూర్తితో రాజకీయ రిజర్వేషన్లు సాధిద్దాం

**–బి.సి ఇంటలెక్చువల్స్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్..**

**హనుమకొండ ఆగస్టు25(మనవార్త ప్రతినిధి):**వేల ఏండ్లుగా భారతదేశ సమాజ అభివృద్ధి కోసం ఎనలేని సేవ చేసిన బి.సి ల హక్కులు, అధికారం కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని, మహనీయులు బి.పి మండల్ స్ఫూర్తితో పోరాడి రాజకీయ రిజర్వేషన్లు సాధించాలని బి.సి ఇంటలెక్చువల్స్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 107వ జయంతి సందర్భంగా సామాజికన్యాయం రాజకీయ పార్టీలు అనే అంశంపై హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హెూటల్ లో సోమవారం ఇంటలెక్చువల్స్ ఫోరం ఆద్వర్యంలో మండల పరుశరాములు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమం మొదలు దేశంలో జరిగిన ఎన్నో ఉద్యమాల్లో బి.సి లు పాల్గొన్నారని,ఐక్య ఉద్యమాల ద్వారానే తెలంగాణ సాధ్యమైందని,పార్టీలకు, కులాలకు,మతాలకు,ప్రాంతాలకు అతీతంగా ఐక్య ఉద్యమాలు చేసిన నాడే బి.సి లకు సామాజికన్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి బి.సి ఇంటలెక్చువల్స్ ఫోరం వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కొంగ వీరాస్వామి స్వాగతోపన్యాసం చేయగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ కుమార్,న్యాయవాదులు చిల్లా రాజేంద్రప్రసాద్,కొండబత్తుల రమేష్ బాబు,తీగల జీవన్ గౌడ్, ఎగ్గడి సుందర్ రామ్,రాచకొండ ప్రవీణ్ కుమార్,జన్ను పద్మ, జి ఆర్ శ్రీనివాస్,అడ్లూరి పద్మ,వివిధ సంఘాల నాయకులు సోమ రామమూర్తి,డాక్టర్ జిలుకర శ్రీనివాస్,సాంబారి సమ్మారావు, చందా మల్లయ్య,తాడిశెట్టి క్రాంతికుమార్,చాపర్తి కుమార్ గాడ్గే,సతీష్,పద్మజాదేవి,తమ్మల శోభారాణి,తిరునహరి శేషు, సింగారపు అరుణ,తాడూరి మోహన్, వల్లాల జగన్,ఎర్రంగారి వీరన్ కుమార్,కొడెపాక దేవిక, సిద్ధిరాజు యాదవ్,గైనేని రాజన్, సారిక,మౌనిక తదితరులు పాల్గొని బి.పి మండల్ పూలు సమర్పించి నివాళులు అర్పించారు.